# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | గురువారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 230 | జూన్ 20, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


# రాష్ట్రంలో కేవలం 1,874 గ్రామీణ ప్రాంతాల్లోనే బ్యాంకులు...

**•వాటి సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది**

**• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

హైదరాబాద్, బేగంపేటలోని మేరిగోల్డ్ హొటల్ లో నిర్వహించిన స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యుల శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో 6,415 వివిధ బ్యాంకు శాఖల ద్వారా సేవలందిస్తున్నప్పటికి, గ్రామీణ ప్రాంతాలలో కేవలం 1,874 మాత్రమే ఉన్నాయి. వాటిని పెంచాల్సిన అవసరం ఉన్నది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందించే విధంగా LWE ప్రభావిత భద్రాద్రి జిల్లాలో అన్ని గ్రామాల ప్రజలకు ఆర్థిక సేవలు అందుబాటులో తీసుకొచ్చారని తెలిసింది. అందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. భారతప్రభుత్వం ప్రవేశపెట్టిన సోషల్ సెక్యూరిటీ / ఇన్సురెన్స్ పథకాలకు %భీమాదీ% ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజనలాంటి పథకాల క్రింద కేవలము enrolment status మాత్రమే చూపెడ్తున్నారు. ఆ ఆర్థిక సంవత్సరంలో కానీ, ఆ త్రైమాసికంలో కానీ ఎంతమందికి లబ్ధి చేకూరిందో వంటివి రిపోర్టులో పెట్టలేదు. ముఖ్యంగా చాలామంది వినియోగదారుల కుటుంబాలలో ఎవరైనా అకాల మరణం సంభవించినపుడు వారి కుటుంబాలను ఆదుకునే పథకాలు ఉన్నవన్న విషయం చాలామందికి తెలియదు. వ్యవసాయరంగానికి సంబంధించి, గత సంవత్సరం కంటే 13,000 కోట్ల రుణాలు అధికంగా మంజూరు చేసినప్పటికి చిన్న, సన్నకారు రైతుల వాటా అనుకున్నంత మేర లేదు. తెలంగాణ రాష్ట్రములో 73.11 శాతం భూములు చిన్న,సన్నకారు రైతుల వద్దనే ఉన్నాయి. కావున RBI విధించిన పరిమితిని మీరు yardstick గా కాకుండా, వీరికి ఇచ్చే రుణాలను పెంచాల్సిన అవశ్యకత ఉన్నది. అదేవిధంగా వ్యవసాయరంగములో మౌళికసదుపాయాల కల్పనకు ఇచ్చే రుణాల శాతము కూడా (29.29), 100 శాతం చేరుకోవల్సిన అవసరం ఉన్నది. అదేవిధంగా బ్యాంకు కంట్రోలర్స్ అందరికి మా విజప్తి ఏమంటే మీరిచ్చే పంటరుణాల గ్రహితల వివరాలు సమగ్రంగా ఉండేటట్లు చూసుకోవాల్సిందిగా అన్ని శాఖల వారికి స్పష్టమైన ఆదేశాలివ్వండి. వారి వివరాలు సమగ్రంగా లేకపోవడం వలన వారికి ప్రభుత్వం ద్వారా అందే సహాయం కోల్పోతున్నారురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగుకు బ్యాంకుల నుండి ప్రోత్సాహం కరువైనది. రాష్ట్రప్రభుత్వము తరపున 90 శాతం సబ్సిడి డ్రిప్ పైన మరియు ఆయిల్ పామ్ పిలకలపై ఇస్తున్నాయి. గత రెండు మూడు రోజుల్లో దాదాపు 100.76 కోట్ల సబ్సిడీ కూడా రైతులకు డ్రిప్ కంపెనీలకు విడుదల చేయడం జరిగింది. 59,261 ఎకరాల ఆయిల్ పామ్ సాగులోకి కొత్తగా తెచ్చాం RIDF క్రింద NABARD వారు 221.00 కోట్లు రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. 18,654 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపడితే కేవలము 50 లేదా అంతకంటే తక్కువ రైతులకు రుణాలు మంజూరు చేయడం శోచనీయం. కావున




బ్యాంకులు ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి, ఆ దిశగా పనిచేయాల్సిన అవసరం ఉన్నది. ఫుడ్ ప్రాసెసింగ్ ఫండ్ క్రింద NABARD 10.07 కోట్ల రుపాయలను TSIIC తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ కార్పోరేషన్, బుగ్గపాడు గ్రామంలో ఫుడ్ పార్కుకు విడుదల చేసిన తరువాత, అటువంటి ఫుడ్ పార్కులను కానీ, ప్రాసెసింగ్ యూనిట్ లకు కానీ, ఎక్కడా రుణాలు మంజూరు చేసిన సందర్భము లేదు. కావునా ఈ విషయము మీద దృష్టి పెట్టాల్సిందిగా బ్యాంకర్లకు విజప్తి చేయుచున్నాను. అదేవిధంగా వ్యవసాయరంగముతో పాటు అనుబంధ రంగాలలో కూడా రుణాలు అధిక మొత్తంలో మంజూరు చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు అందించవలసిందిగా విజప్తి చేస్తున్నాను" అని అన్నారు.అంతేకాకుండా దశాబ్దాలుగా, రాష్ట్రంలో మరియు కేంద్రంలోని ప్రభుత్వాలు రైతులకు అత్యంత ముఖ్యమైన ఇన్‌పుట్, ఫైనాన్స్ అందించడానికి ప్రయత్నిస్తున్నాయని మీకు తెలుసు. పగలనక, రాత్రనక వేడి మరియు దుమ్ములో పనిచేసుకుంటూ అన్ని రకాల కష్టాలను, నష్టాలను ఎదుర్కొంటున్న రైతులు, వారికీ ఉద్దేశించిన ప్రయోజనాలు మరియు ఆర్థిక ప్రయోజనాలను పొందడంలేదా?. ఇది బ్యాంకింగ్ లీడర్‌లు మరియు ఫైనాన్షియల్ సెక్టార్‌లోని మీరందరు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం. రైతుల మేలు కోసం కొత్త ప్రారంభాన్ని రూపొందించడానికి ఆలోచనలు, పరిష్కారాలతో రండి. మీ బ్యాంకింగ్ కార్యకలాపాల యొక్క స్ఫూర్తిని మరియు వ్యవసాయ/గ్రామీణ బ్యాంకింగ్ యొక్క ఉద్దేశ్యాన్ని కోల్పోవద్దు అని నా అభిప్రాయం. పథకాల విధానాలు నియమాలు మరియు నిబంధనల పేరుతో అసలు ఉద్దేశాన్ని మరవకండి. అన్నదాతను ఫైనాన్స్ తో ఎలా ఎలా శక్తివంతం చేయవచ్చో దయచేసి ఆలోచించండి.. రైతులు మీ బ్యాంకులు మరియు ప్రభుత్వం యొక్క వివిధ పథకాల నుండి ఎలా ప్రయోజనం పొందవచ్చో వారికి తెలియజేయండి. ఈ ప్రక్రియలో, మీకు మద్దతు ఇవ్వడానికి మా ప్రభుత్వం యొక్క పూర్తి సహాయ సహకారాలు మీకు ఉంటాయి. మా ప్రభుత్వం మీకు హృదయపూర్వక ప్రయత్నాలు మరియు మద్దతు కోరుకుంటుంది. ఈ సమావేశంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యుల శ్రీ భట్టి విక్రమార్క గారు కూడా పాల్గొన్నారు.




## 25న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

25న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు ఈ నెల 25న విడుదల కానున్నాయి. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు, ఫస్టియర్ ఇంప్రూవ్‌మెంట్ కోసం రాసిన వారు దాదాపు 4.5 లక్షల మంది ఉన్నారు. గత పరీక్షల మూల్యాంకనంలో తప్పులు జరిగిన నేపథ్యంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. డీ కోడింగ్, ఆన్‌లైన్‌లో మార్కుల ఎంట్రీ పూర్తైనట్లు సమాచారం. కాగా ఏవైనా అనివార్య పరిస్థితులు ఏర్పడితే ఈ నెల 26 లేదా 27న విడుదల చేయనున్నారు.

## రాహుల్.. నా స్నేహితుడు, తోటి యాత్రికుడు : ప్రియాంక గాంధీ

- అక్షర ఉదయమ్ – ఢిల్లీ



రాహుల్.. నా స్నేహితుడు, తోటి యాత్రికుడు: ప్రియాంక గాంధీకాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకి సోదరి ప్రియాంకా గాంధీ ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "నా ప్రియమైన సోదరుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు. రాహుల్ నా స్నేహితుడు, నా తోటి యాత్రికుడు, మార్గదర్శి, తత్వవేత్త, గొప్ప నాయకుడు. కోపం, ద్వేషం, కన్నీళ్లకు వ్యతిరేకంగా నిలబడ్డ నేత, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడిన వ్యక్తి, వెలుతురు చిందిస్తూ ఆశను రేపాడు" అని ట్వీట్ చేశారు.

## రాష్ట్రంలో నాణ్యమైన డాక్టర్లను అందించడమే లక్ష్యం .



హైదరాబాద్ : హెల్త్ ఎడ్యుకేషన్ కు తెలంగాణ బెస్ట్ డెస్టినేషన్ గా గుర్తింపు కు కృషి . బెట్టర్ హెల్త్ ఎడ్యుకేషన్ కోసం టాస్క్ ఫోర్స్ ను నియమిస్తాం . ప్రభుత్వ, ప్రైవేటు వైద్య విద్య కళాశాల ల తో పాటు డెంటల్ కాలేజ్ లలో మెరుగైన వైద్య విద్యను అందించేందుకు చర్యలు చేపట్టాం . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్య విద్య అందించేందుకు ప్రాధాన్యం . రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ వైద్య విద్య కళాశాలల యాజమాన్యం, డీన్ లు, ప్రిన్సిపాల్ లతో జరిగిన సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి .

## రాహుల్ గాంధీ జన్మ దినోత్సవం సందర్భంగా రక్త దాన చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి




హైదరాబాద్ జూన్ 19 : రాహుల్ గాంధీ జన్మ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేనరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రక్త దాన శిబిరంలో రక్త దానం చేస్తున్న రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి, చిత్రంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నారు

# రూ. 100 కోట్ల ముడుపులు డిమాండ్ చేసిన కేజ్రీవాల్

**మా వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయి రౌస్ అవెన్యూ కోర్టుకు తెలిపిన ఇడి**



న్యూఢిల్లీ: లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రూ. 100 కోట్ల ముడుపులను డిమాండ్ చేసినట్లుగా తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) బుధవారం రౌస్ అవెన్యూ కోర్టుకు తెలియచేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇడి తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వాదనలు వినిపిస్తూ ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై ఇడి దాఖలు చేసిన చార్జిషీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. ఇదే కేసులో సహ నిందితుడైన ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడం మనీ లాండరింగ్ ఆరోపణలను ఆమోదించినట్లేనని ఆయన తెలిపారు.ఈ కేసులో మనీ లాంరింగ్ జరిగినట్లు ఇడి దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నాయని సంతృప్తి చెందినట్లేనని ఆయన చెప్పారు. రూ. 100 కోట్ల ముడుపులను కేజ్రీవాల్ డిమాండ్ చేసినట్లు సిబిఐ దర్యాప్తులో వెల్లడైందని ఇడి తెలిపింది. కేజ్రీవాల్ అరెస్టుకు ముందే సాక్ష్యాలను తాము సేకరించామని ఎఎస్‌జి రాజు కోర్టుకు తెలిపారు. కాగా..కేజ్రీవాల్ తరపున న్యాయవాది విక్రమ్ చౌదరి తన వాదనలు వినిపిస్తూ ఏ చార్జిషీట్‌లోను కేజ్రీవాల్ పేరును ప్రస్తావించలేదని తెలిపారు. సిబిఐ నమోదుచేసిన ఎఫ్‌ఐఆర్‌లో కూడా కేజ్రీవాల్‌ను నిందితుడిగా పేర్కొనలేదని ఆయన తెలిపారు. ఇడి చేస్తున్న ఆరోపణలన్నీ పిఎంఎల్‌ఎ కింద కాకుండా సిబిఐ కేసులో వాదనలు వినిపిస్తున్నట్లు ఉందని ఆయన తెలిపారు.మే 10న సుప్రీంకోర్టు తన ఉత్తర్వులలో దిగువ కోర్టులో కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని పేర్కొందని న్యాయవాది తెలిపారు. బెయిల్ ఇప్పిస్తామన్న హామీతో ఇదివరకు అరెస్టు చేసిన సాక్షుల వాంగ్మూలాల ఆధారంగానే మొత్తం కేసు నడుస్తోందని కేజ్రీవాల్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. క్షమాభిక్ష పెడతామని ప్రలోభ పెట్టి సాక్ష్యం చెప్పించారని, సాక్ష్యం ఇచ్చిన వారి విశ్వసనీయతను సవాలు చేస్తున్నామని న్యాయవాది చెప్పారు. 2022 ఆగస్టులో ఈ కేసు పురుడుపోసుకోగా 2024 మార్చిలో కేజ్రీవాల్ అరెస్టు జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు కేజ్రీవాల్‌ని అరెస్టు చేయడం దీని వెనుక గల దురుద్దేశాన్ని తెలియచేస్తోందని ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని కోర్టు జులై 3వ తేదీ వరకు పొగించింది.

## ఘనంగా రాహుల్ గాంధీ 54 వ పుట్టినరోజు వేడుకలు..



ములుగు జిల్లా వెంకటాపురం మండలం బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు సందర్భంగా మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చిడెం. మోహన్ రావు,యువ నాయకులు బాలసాని.వేణుగోపాల్,బ్లాక్ అధ్యక్షుడు చిడెం.శివ,రావుల.నాని,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు.



## 7 వేల మందితో కలిసి ప్రధాని యోగా

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవరం సందర్భంగా జమ్మూకశ్మీర్‌లో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ యోగా చేయనుండగా.. ఆ కార్యక్రమంలో దాదాపు 7 వేల మంది పాల్గొనేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించిన జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా.. యోగా డే సందర్భంగా మోదీ కశ్మీర్ లోయకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.



# కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కి కడ కింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్19): ఈరోజు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులకు పూనుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతంకు సంబంధించి పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కాలేజీల నిర్మాణం నిమిత్తం భూసేకరణ చేపట్టాలని, భూసేకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. కొడంగల్ లో నిర్మించే అతిథి గృహమునకు సంబంధించి నమూనాను రూపొందించి టెండర్లకు పిలవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. గృహ జ్యోతి పథకం కింద దారిద్రరేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే దిశగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ల పనుల నిమిత్తం అవసరమైన నిధుల నిమిత్తం ప్రతిపాదన పంపాలని కలెక్టర్ తెలిపారు. కడ కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై , అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గానికి



సంబంధించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా అదేవిధంగా వసతి గృహాల నిర్మాణాలకై స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని తాండూర్ ఆర్డీవో కు సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తిని చాటుతున్న వర్ధన్నపేట మహిళలు.

- ఏపిపిసి, స్టిచ్చింగ్ సెంటర్లు, మార్కెటింగ్ లో జిల్లాకే ఆదర్శం
- ఏపీఎం, ఎమ్మెస్ ప్రతినిధులను సన్మానించిన డిఆర్డిఓ
- సీసీలు, వివో ఏ లను ప్రశంసించిన డిఆర్డిఓ కౌసల్య దేవి

తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అమ్మ ఆదర్శ కమిటీల నిర్వహణ, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్లతోపాటు మార్కెటింగ్ రంగాల్లో వర్ధన్నపేట మండల సమైక్య ప్రతినిధులు స్త్రీ శక్తిగా ఎదిగి జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యదేవి అన్నారు. డిఆర్డిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ... సెర్ప్ ఉద్యోగుల సమన్వయ సహకారంతో మండల సమైక్య అధ్యక్షురాలు ఎడ్ల అరుణ ఏపీఎం వేణు నేతృత్వంలో మండలంలోని లేబర్తి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సునీత పాఠశాల అభివృద్ధి పనులను జిల్లాలో మొట్టమొదటిగా పూర్తి చేయడమే కాకుండా వారిద్దరి పిల్లలను ప్రభుత్వం ఉన్నంత పాఠశాలలో చేర్పించి జిల్లాకే ఆదర్శంగా నిలిచారని అభినందించారు. మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్లలో స్కూలు యూనిఫామ్ కుట్టించి గడువులోపే అందించుటలో వర్ధన్నపేట ఐదో స్థానంలో నిలిచిందన్నారు. అంతేకాకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అనంతరం అన్ని



రంగాలలో స్త్రీ శక్తిగా మారి తమ ప్రతిభను చాటుతున్న మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, ఏపీఎం వేణు, లేబర్తి అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ సునితలను డిఆర్డిఓ కౌసల్యదేవితో పాటు అడిషనల్ డిఆర్డిఓ డిపీఎంలు వేరువేరుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఏ డిఆర్డిఓ రేణుకా దేవి డిపిఎంలు దయాకర్ భవాని అనిత ఏపీఎంలు ధర్మేందర్ సుధాకర్ శ్రీనివాస్ సీసీలు గోలి కొమురయ్య మంజుల సురేష్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 19: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో స్థానిక జడ్పీటీసీ గీకురు రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవ మరువలేదని కొనియాడారు. రానున్న రోజుల్లో జాతీయ రాజకీయాలను రాహుల్ గాంధీ ప్రభావితం చేయబోతున్నారని పేర్కొన్నారు. భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల



రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఐరెడ్డి సత్యనారయణ, జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ ఓరుగంటి భారతీదేవి, నాయకులు శాబొద్దిన్, మహిపాల్ రెడ్డి, ఎలగందుల లక్ష్మణ్, నరేందర్ సింగ్, కక్కర్ల రవీందర్, గందే రాజయ్య, కానవేణి శివ కుమార్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల రమేష్, శ్రీనివాస యాదవ్, కావటి సంపత్, రాణా ప్రతాప్ సింగ్, వడియాల సంతోష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ సురభి ని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అధికార



బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ని పూల బొకే శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పాలన పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్. నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, నాయకులు సత్య శి లా రెడ్డి బొంబాయి మన్యంకొండలు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం మెదక్ జిల్లా

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన శాంక్షమ శాఖ సెక్రెటరీ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన అభివృద్ధి మెదక్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు సికిల్ సెల్ అనిమియా నిర్మూలన ప్రత్యక అవగాహన కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించడం జరిగినది. ఇట్టి అవగాహన కార్యక్రమానికి శ్రీమతి. హేమలత ఈ ఈ/ఎస్ ఈ (ట్రైబల్ వెల్ఫేర్), విజయలక్ష్మి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, శ్రీరామ్ (డీఎంహెచ్ ఓ), ట్రైబల్ వెల్ఫేర్ బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, గిరిజన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,




వసతిగృహ సంక్షేమ అదికారులు, కార్యాలయ సిబ్బంది, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సామ్రాజ్యవాదం దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం హిందూ సామ్రాజ్యవాద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం చేసిన విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, భారతీయ జనతా పార్టీ నాయకులు చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మం పరిరక్షణ కోసం కృషి చేసిన



మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు యువత శివాజీ మహారాజులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్ గౌడ్, నవాత్ రాజేంద్రప్రసాద్, దామోదర్ రావు, దిలీప్, నరేందర్, కార్తీక్, కవిత విశ్వహిందూ పరిషత్ నాయకులు పొట్టి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గం లో ఘనంగా "రాహుల్ గాంధీ" జన్మదిన వేడుకలు





తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19 : నిజామాబాద్ జిల్లా బాల్కొండనియోజకవర్గంలో ఆనందోత్సవాల మధ్య రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను మోర్తాడ్, బాల్కొండ, కమ్మర్ పల్లి మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మాజీ ఎంపీపీ గిర్మాజీ గంగాధర్, మాజీ సర్పంచ్ పరస దేవన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై.శ్రీ. ఎలాల శ్రీనివాస్, మోర్తాడ్ గ్రామకమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు బొప్పారం మైపాల్, సుంకేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, సాయిరాం, తీగల సంతోష్, సుధీర్, తక్కూరి మంజుల కిషన్, మాజీ ఎంపీటీసీ అజారుద్దీన్, కమ్మర్ పల్లి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకేట్ రవి, బాల్కొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ కేకులను కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు పంచిపెట్టుకొని తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు, అనంతరం ఆయా ప్రభుత్వ ఆసుపత్రులలో, పలు పాఠశాలల్లో పండ్లు పంపిణీ చేశారు.

# ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబం.

- ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు.
- రక్తదానం-ప్రాణదానంతో సమానం.
- రక్తదాన శిబిరంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: మెదక్ జిల్లా పాపన్నపేట మండలం లో రక్తదానం ప్రాణదానంతో సమానమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా పాపన్నపేట మండల పరిధిలోని గాంధారిపల్లి ఎస్ఎస్ఆర్ గార్డెన్ లో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధారి పల్లి ఎస్ఎస్ఆర్ గార్డెన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరయ్యారు. రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ భారతదేశ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా రాహుల్ గాంధీల కుటుంబం సేవలు మరువలేనివని కొనియాడారు. గాంధీ కుటుంబంలో జన్మించి ఏఐసిసి అగ్రనేతగా, భారత దేశ సైనికుడిలా రాహుల్ గాంధీ దేశంలోని నలుమూలల చుట్టూ వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. కార్మికులు, కర్షకులకు జరుగుతున్నటువంటి ఇబ్బందులను గుర్తించి రాహుల్ గాంధీ పోరాటానికి దిగారన్నారు. దేశానికి త్వరలో కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, మెదక్ జిల్లా రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, పిసిసి నాయకుడు చౌదరి సుప్రభాత రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్ సేనా రెడ్డి, యాదగిరి, జీవన్ రావు, బొజ్జ పవన్, గూడూరు కృష్ణ, మేడి మధుసూదన్ రావు, ఎం గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి..

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 19: బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జూన్ 24న హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో మెగా జాబ్ మేళ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలో స్థానిక జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 24న జరిగే జాబ్ మేళాలో వివిధ కంపెనీలు పాల్గొంటున్నాయని వీటి ద్వారా ఇక్కడ యువతకు 5 వేల ఉద్యోగాలు రానున్నాయని



ఆనందం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వాళ్ల భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని... దీనిని సద్వినియోగం చేసుకోవాలని కంది తిరుపతిరెడ్డి మండల యువతకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు చిట్టి మల్ల రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఐరెడ్డి సత్యనారయణ, ఓరుగంటి భారతీదేవి, శాబొద్దిన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ కి బాజపా శ్రేణుల ఘన స్వాగతం





తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 19 : కరీంనగర్ ఎంపీ గా రెండోసారి ఘన విజయం సాధించి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి హెూదా లో తొలిసారి సొంత గడ్డ కరీంనగర్ కు బయలు దేరిన బండి సంజయ్ కు పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. బెజ్జంకి మండలం రేగులపల్లి స్టేజ్ వద్ద బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు మరియు మండలంలోని ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేంద్ర మంత్రికి అపూర్వ ఘన స్వాగతం పలికారు. కరీంనగర్ కు, హైదరాబాద్ నుండి ఉదయం 8 గంటలకు ప్రయాణమైన ఆయన మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ చేరుకొని మహాశక్తి అమ్మ వారి ఆలయాన్ని దర్శించుకోవలసి ఉన్నప్పటికీ అడుగడుగునా అభిమానులు నీరాజనం పలకడంతో బండి సంజయ్ ప్రయాణం ఆలస్యంగా సాగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తన కోసం తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలను పలకరిస్తూ, అభివాదం చేస్తూ కాన్వాయ్ లో ముందుకు కదిలారు.



# ఈ నెల 21న కామారెడ్డి యోగా భవన్ లో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 19: ఈ నెల 21న ఉదయం 6 గంటల నుండి 7:30 గంటల వరకు కామారెడ్డి జిల్లా కేంద్రం యోగా భవన్ లో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, పతాంజలి యోగ సమితి నిర్వాహకులు రామ్ రెడ్డి సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ మాట్లాడుతూ....కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీసు నిజామాబాద్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రం యోగ భవన్ పతాంజలి యోగ సమితి సహకారంతో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ




వేడుకలలో భాగంగా యజ్ఞంతో మొదలై...యోగా విశిష్టత, ఆసనాలతో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులు తదితరులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. కావున జిల్లాలోని యోగ గురువులు, యోగా ప్రియులు, ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,19 : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జువ్వడి భవన్ లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి వేడుకల్ని ఘనంగా జరిపారు. అనంతరం పట్టణంలోని నిరాశ్రయులకు చిట్ మెల్లి రంజిత్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేశం గౌడ్ ఉపాధ్యక్షులు నయిం, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మేకల నరసయ్య, నజ్జు, కౌన్సిలర్ ఎం.డి అన్వర్, ఏఆర్ అక్బర్, సోగ్రాభి, మైనారిటీ సెల్ అధ్యక్షులు రజియుద్దీన్, ఎంబెరి సత్యనారాయణ, తెడ్డు విజయ్ కుమార్, ఎడ్ల రమేష్, రియాజ్ వాసం అజయ్, పోగుల భూమయ్య, చింత అశోక్, జాగిలం భాస్కర్, చింత రూపలత, కాశిరెడ్డి, పోతుగంటి శంకర్, ముల్క ప్రసాద్, పెండెం రమేష్, చిట్యాల సంతోష్, జక్కుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి శివాజీ అడుగుజాడల్లో నడవాలి

**- శివాజీ పోరాట పటిమను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి**

**- శివాజీ ఉత్సవ సమితి అధ్యక్షులు బాలకిషన్**

దుబ్బాక:జూన్,(తెలంగాణ కెరటం): ప్రతి విద్యార్థి శివాజీ అడుగుజాడల్లో నడవాలని శివాజీ ఉత్సవ సమితి అధ్యక్షులు బాలకిషన్ సూచించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఛత్రపతి శివాజీ పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. పట్టణంలోని గాయత్రి, దిశ, శ్రీవాణి ,సరస్వతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు శివాజీ పట్టాభిషేకం ఉత్సవాల్లో పాల్గొన్నారు. మొగల్ సామ్రాజ్యాన్ని



గడగడలాడించిన మహారాజు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. శివాజీ పోరాట పటిమను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

# తన ఇద్దరి కుమారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయుడు.

**- అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 19): నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వెంకటేష్ తన ఇద్దరు కుమారులను అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ లో గల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పలువురు ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచాడు. శ్రీ జయశంకర్ బడిబాట చివరి రోజున బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సాయినగర్ లోని పాఠశాలను సందర్శించి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉపాధ్యాయుడు వెంకటేష్ దంపతులను అభినందించి శాలువాతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలువురు ఉపాధ్యాయులకు ఉద్యోగులకు వెంకటేష్ ఆదర్శంగా నిలిచారని, ఇలా అందరూ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని సూచించారు.

# రైతులకు పంట రుణాలను అందించడంలో ఉదారంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బ్యాంకర్లకు సూచించారు.

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19: బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణి, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పిఎంజివై, ఎస్సి, ఎస్టీ, సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై బ్యాంకర్ల జిల్లా సమన్వయ కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్ బ్యాంకర్లు వివిధ పథకాల క్రింద యూనిట్ల గ్రౌండింగ్ నిమిత్తం తమకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి గ్రౌండ్ అయ్యేలా చూడాలని కోరారు. బ్యాంకుల వారీగా ప్రగతిని సమీక్షిస్తూ గత ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలు, టర్మ్ లోన్స్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, విద్య, గృహ నిర్మాణం, తదితర రంగాలను రూ. 5,569 కోట్లు అందించాలని లక్ష్యం కాగా 78.60 శాతం సాధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇకనైనా శాఖల అధికారాలు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ వంద శాతం లక్ష్యాలను సాధించుటకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్రింద కోల్డ్ స్టోరేజీలు, గోదాముల నిర్మాణాలకు బ్యాంకులు రుణాలందింస్తున్నందున పెద్ద రైతులు వాటి నిర్మాణానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి క్రింద రుణాలు అందించి వంద శాతం పైగా లక్ష్యాలు సాధించినట్లే ఈ ఏడాది లక్ష్యాలను అధిగమించాలన్నారు. 2016-17 నుండి 2021-22 వరకు ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ మంజూరు అయి పెండింగ్ లో ఉన్న యూనిట్లను కాలయాపన చేయకుండా త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలన్నారు. అదేవిధంగా మత్స్య సహకార సంఘాల సభ్యులు మార్కెటింగ్ నిమిత్తం పెట్టుకున్న రుణ దరఖాస్తులను సివిల్ స్కోర్ లేదని, తదితర కారణాలతో తిరస్కరించకుండా రుణాలు మంజూరు చేసి వారిని ఇతోధికంగా ఆదుకోవాలని బ్యాంకర్లను కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డు పథకం క్రింద పాడిరైతులు, గొర్రెల పెంపకం దారులకు ఎలాంటి మార్టిగేజ్ లేకుండా రుణాలు మంజారు చేయాల న్నారు. పీఎంఈజీపీ క్రింద కేటాయించిన యూనిట్లను తిరస్కరించకుండా రుణాలు అందించి యూనిట్లు గ్రౌండ్ అయ్యేలా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నారిశక్తి




కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ పథకం క్రింద ఎటువంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా 2 కోట్ల వరకు వివిధ వ్యాపారాలకు రుణాలు అందిస్తున్నదని మహిళలు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చున్నారు.

అదేవిధంగా నారిశక్తి ఎస్టీపీ క్రింద ఎటువంటి సెక్యూరిటీ లేకుండా 2 నుండి 10 లక్షల వరకు ఋణం అందిస్తుందని ఆన్ లైన్ లో డాక్యుమెంట్స్ సమర్పించడం ద్వారా ఇట్టే లోన్ పొందవచ్చని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రెహమాన్, ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, కెనరా బ్యాంక్ డిఎమ్ తోరత్ , డిసిసిబి గానరల్ మేనేజర్ ఫణి సాయిరాం, యూనియన్ బ్యాంకు ఆర్ ఏం వికాస్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు చందర్, శ్రీధర్, లాలూ నాయక్, సింహ రావ్, భాగ్యలక్ష్మి, అంబాజీ, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యావైద్య అభివృద్ధికి బడ్జెట్ లో తగిన నిధులు విడుదల చేయాలని

**- బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19: ప్రభుత్వ రంగంలోని విద్య, వైద్యం అభివృద్ధి కోసం తగిన నిధులు విడుదల చేసి ప్రభుత్వ హాస్పిటల్స్, స్కూల్స్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని నల్ల సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు, కార్పొరేట్ వైద్యసంస్థల అదిక ఫీజుల దోపిడిని నియంత్రించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి సమావేశం డిమాండ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోని భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. ఈరోజు నల్లకుంట హైదరాబాద్ లోగల బహుజన లెఫ్ట్ పార్టీ- బిఎల్పీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి సమావేశానికి నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కబ్జాలకు గురైన భూములను స్వాధీనం చేసుకోని పేదలకు పంపిణీ చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేదలు నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. జూన్ 30 వరకు స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్ అనే అంశం మీద జిల్లాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు ఇంకా కొనసాగించాలని, అలాగే జూలై 4 నాడు దొడ్డి కొమరయ్య వర్ధంతి భూ సమస్యపై సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహించాలని సమావేశం నిర్ణయించినట్లు తెలియజేశారు. ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి



గాదగోని రవి బహుజన లెఫ్ట్ పార్టీ- బిఎల్పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారంటీల అమలు పై దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్రంలో బిజెపి విస్తరణను అడ్డుకోవడానికి కుల జనగణన జరపడం ద్వారా సామాజిక న్యాయాన్ని అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ- బిసిపి రాష్ట్ర కార్యదర్శి కె. పర్వతాలు.ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి, వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పాండురంగ చారి బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్ , రాష్ట్ర నాయకులు ఎస్.సిద్దిరాములు, మాస్ సావిత్రి ,మారోజు సునీల్ కుమార్ ఎం, జంగయ్య లు పాల్గొన్నారు.

వనం సుధాకర్ బీ ఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్

# రద్దీ సమయాలలో సంయమానం పాటించేలా స్పెషల్ డ్రైవ్...

(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జూన్ 19 : రద్దీ సమయాలలో ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగులు సంయమానం పాటించి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకుగాను స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు.. ఘట్ కేసర్ పట్టణం యంనంపేట్ చౌరస్తా వద్ద బుధవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఆమే పాల్గొని ప్రయాణికులు, సంస్థ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. పాఠశాలలు, కళాశాలలు పునః ప్రారంభం కావడం వల్ల బస్సులలో రద్దీ పెరిగిందని, దీంతో విద్యార్థిని విద్యార్థులు, మహిళా ప్రయాణికులు బస్సులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు భద్రత నియమాలను పాటించాలన్నారు. కదులుతున్న బస్సును ఎక్కొద్దని, ఫుట్ బోర్డు ప్రయాణంలో ఎవరు లేరని నిర్ధారించుకున్న తర్వాతే బస్సును కదిలించాలని సూచించారు. బస్ స్టాప్ లలో మాత్రమే ప్రయాణికులు బస్సు ఎక్కాలని, సీటు పొందే ప్రయత్నంలో మూలమలుపుల వద్ద కదులుతున్న బస్సులను ఎక్కి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. బస్ బే లో బస్సు ఆగిన తర్వాతనే ప్రయాణికులు ఎక్కటం గానీ దిగడం గాని చేయాలన్నారు. పూర్తి స్టాండింగ్ కెపాసిటీతో నడుపుతున్న బస్సుల్లో




మెట్ల వరకు ఎక్క కూడదన్నారు. బస్సు పూర్తిగా ఆగిన తర్వాతే దిగాలని ప్రయాణికులు దిగేముందు బస్సు కదిలి ఉంటే కండక్టర్ లేదా డ్రైవర్ లను బస్సు ఆపాలని కోరాలన్నారు. ప్రయాణికులు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించడం కోసం బస్సులోని డ్రైవర్లు కండక్టర్లతో సమన్వయం చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. ఘట్ కేసర్ నుండి ఉప్పల్ వరకు అన్ని పాయింట్ లలో స్పెషల్ డ్రైవ్ జరుగుతున్నట్లు చెప్పారు. మియాపూర్-2 డిపో మేనేజర్ వెంకటేశం, ఎస్ డీ ఐ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్పా బిర్యాని హొటల్ ప్రారంభించిన

**- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జూన్ 19 : కస్టమర్ మహాశయుల ఆరోగ్యమే లక్ష్యంగా మంచి రుచికరమైన బిరియాని విక్రయిస్తాం అని హొటల్ యజమాని ఇల్లందుల స్వామి అన్నారు. మేడ్చల్ జిల్లా : 4 డివిజన్ మౌలాలి హెచ్ బి కాలనీ కృష్ణా నగర్ ఎన్ ఎఫ్ సి వెళ్లే ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వాల్పా బిర్యాని హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హొటల్ యజమాని ఇల్లందుల స్వామి ఆహ్వానం మేరకు స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా హొటల్ యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ హొటల్ వ్యాపారంలో వారికి అత్యంత లాభసాటిగా సాగాలని కాసుల వర్షం కురిపించాలని ఆకాంక్షించారు. తదనంతరం హొటల్ యజమాని ఇల్లందుల స్వామి మాట్లాడుతూ ముందుగా నా యొక్క ఆహ్వానం మేరకు పిలవగానే వచ్చి హొటల్ ప్రారంభించి ఆశీర్వదించిన పెద్దలు తాటికొండ రాజయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కస్టమర్ మహాశయుల ఆరోగ్యమే లక్ష్యంగా మంచి బిర్యానీ, టిఫిన్స్,మిల్స్ , అందుబాటు ధరలోనే విక్రయిస్తామని తెలిపారు. నేటి చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ కాలాన్ని దుర్వినియోగం చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆయా రంగాలలో రాణించి ఇతరులకు ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, పోలేపక అంజయ్య, చింతల నరేష్, ఇల్లందుల వెంకటయ్య, స్టీఫెన్, రోహన్,భాగ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,19 : భారతీయులందరూ చత్రపతి శివాజీ మహారాజ్ వారసులుగా మారాల్సిన సమయం ఆసన్నమైందని జగిత్యాల జిల్లా ప్రచారక్ బుర్రా లోకేష్ అన్నారు. కోరుట్ల పట్టణంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం హిందూ సామ్రాజ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ తన జీవితంలో పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కలిగి ఉండేలా తల్లి జిజియా మాత నుండి నేర్చుకొని భారతీయులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి హిందువు పైన ఉందన్నారు. చత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ సామ్రాజ్య దివాస్ జరుపుకుంటారని తెలిపారు. హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని అగ్రగన్యుడిగా పేరు గాంచిన వీరుడు చత్రపతి శివాజీ అని, చత్రపతి శివాజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ రాజగంగాధర్, జిల్లా సహ వ్యవస్థ ప్రముఖ్ గట్ల శివకుమార్, నగర కార్యకారిని గంగుల రాజ్ కుమార్, రాజశేఖర్, ప్రసాద్, చిట్యాల శివ, మార్గం నరేష్, బద్రి సృజన్, రొండి రవి, అనిల్, స్వయం సేవకులు, బిజెపి నాయకులు,.విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొద్ది రోజుల్లోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు

- హెల్త్ కార్డులతో సహ డిమాండ్లన్నీ పరిష్కరిస్తాం
- టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి
- మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి









ఖమ్మంబ్యూరో, జూన్ 19 (తెలంగాణకెరటం) : జర్నలిస్టులకు కొద్దిరోజుల్లోనే ఇళ్లస్థలాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్‌లోని అమర్‌నాథ్ ప్రాంగణంలో జరుగుతున్న టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మూడో మహాసభలను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు తాను ఈ సభలకు వచ్చే ముందే ముఖ్యమంత్రితో చర్చించి వచ్చానన్నారు. గత పదేళ్లుగా జర్నలిస్టులు భావ ప్రకటన చేయడానికి కూడా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసునని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం జర్నలిస్టుల డిమాండ్లను నూరుశాతం పరిష్కారం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి కొన్ని చోట్ల మంజూరైనప్పటికీ కోర్టులో వివాదం ఉందని, వాటి ద్వారా క్లియరెన్స్ వచ్చినప్పటికీ గత ప్రభుత్వం స్థలాలు ఇవ్వలేదని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీడియా అకాడమీ ఛైర్మన్‌గా ఐజెయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిని నియమించామన్నారు. ఆయన జర్నలిస్టుల సమస్యలపై సమగ్రంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారని అన్నారు. వారితో చర్చించి జర్నలిస్టుల ఇళ్లస్థలాలు ఇచ్చే విషయంలో ఒక సమగ్రమైన పాలసీని తీసుకొస్తున్నామని అన్నారు. ముందుగా ఖమ్మం నగరంలో ఇదివరకే జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపునకు ఒక జిఓ ఇచ్చారని, ఆ జీఓ అమలుకు ఇంకొంత పని ఉన్నప్పటికీ దానిని పరిష్కరించి కొద్దిరోజుల్లోనే ఇళ్లస్థలాలు ఇస్తామని అన్నారు. ముందుగా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామన్నారు. జిఓ ప్రకారం స్థలం కొంత తక్కువగా ఉన్నందున వేరే చోట ఆ స్థలాన్ని కేటాయించే విషయంలో జిల్లా కలెక్టర్‌తో తాను మాట్లాడి సాధ్యమైనంత త్వరగా స్థలాలు కేటాయించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అక్రిడేషన్, హెల్త్ కార్డులు వంటి జర్నలిస్టుల డిమాండ్లు సమంజసమైనవని, గొంతెమ్మ కోర్కెలు కావని ఆయన అన్నారు. అక్రిడేషన్ల రెన్యువల్ మరో మూడు నెలల వరకు చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. –

జర్నలిస్టులు వృత్తినైపుణ్యం పెంచుకోవాలి : కె.శ్రీనివాసరెడ్డి

వర్కింగ్ జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సమాజంలో ఆ వృత్తి పట్ల గౌరవాన్ని పెంచుకునే బాధ్యత కూడా వర్కింగ్ జర్నలిస్టులపైనే ఉందని ఆయన అన్నారు. మహాసభల్లో ఆయన ప్రసంగిస్తూ గత పదేళ్ల నుండి ఒక సమాచార శాఖా మంత్రి జర్నలిస్టుల వేదికపై కూర్చొవడం ఇదే తొలిసారి అని అన్నారు. గత పదేళ్లుగా జర్నలిస్టులు తమ సమస్యలను చెప్పుకునేందుకు నాటి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేదని, ఇక సమాచార శాఖ అంతర్ధానం అయిపోయిందని ఆయన అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలనే ఒక మంచి ఉద్ధేశమున్న వ్యక్తి సమాచార శాఖా మంత్రి కావడం సంతోషకరమన్నారు. దేశంలో మోడల్ ప్రెస్‌క్లబ్ అనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నారని అన్నారు. ఆ బిల్లును న్యాయకోవిదులు, ఐఏఎస్ అధికారులు కలిసి రూపొందించారని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అదే తరహా బిల్లును తెలంగాణ రాష్ట్రంలో అమలులోకి తేవాలని సూచించారు.

గత ప్రభుత్వం అకాడమీకి వంద కోట్లు కేటాయించినట్లు తాను ఓ పత్రికల్లో చదివానని, తాను ఛైర్మన్‌గా వచ్చిన తర్వాత అది నిజం కాదని తేలిందని, ఇలాంటి అవాస్తవపు ప్రకటనలు మానుకోవాలని హితవుపలికారు. జర్నలిస్టు ఉద్యమం రెండు తెలుగు రాష్ట్రాల్లో బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 20 ఏళ్ల తర్వాత తనను మళ్లీ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ సభలో ఐజెయు మాజీ అధ్యక్షులు ఎస్ఎన్ సిన్హా మాట్లాడుతూ జర్నలిజం ప్రస్తుతం ప్రమాదంలో ఉందని, నిత్యం దాడులతో కాలం గడుస్తోందన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు జర్నలిస్టు వ్యవస్థ స్వేచ్ఛగా సాగాలన్నారు. ఇంకా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ అధ్యక్షోపన్యాసం చేశారు. మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నర్సయ్య, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, ఐజెయూ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ తదితరులు ప్రసంగించారు. ఈ సభలో ఐజెయూ సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ, రాష్ట్ర గిడ్డంగుల నిర్వహణా సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ఐజెయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎంఏ మాజిద్, ఐజెయూ కార్యదర్శులు వై.నరేందర్ రెడ్డి, డి.సోమసుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, ఆలపాటి సురేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సౌహార్ధ ప్రతినిధులుగా.... రాష్ట్ర మహాసభలకు సౌహార్ధ ప్రతినిధులుగా వివిధ రాష్ట్రాల నుండి ఐజెయు నాయకులు మాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు డిఎస్ఆర్ సుభాష్, పాండిచ్చేరి రాష్ట్ర అధ్యక్షులు మత్తి మహారాజా, ఛత్తీసఘడ్ రాష్ట్ర అధ్యక్షులు పిసి రాత్, కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మహారాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గుండారి, ప్రమోద్ కారత్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్‌బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఫొటో జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి హరి హాజరై ప్రసంగించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 19 : బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, యూత్ రాష్ట్ర నాయకులు పులి కృష్ణ, అక్కరవేని పోచయ్య, బండిపెల్లి రాజు గౌడ్, చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, ఎర్రల రాజు, తిప్పారపు మల్లేశం, పులి సంతోష్, రొడ్డ మల్లేశం, చెట్టి రాజు, బండి వేణు, కుంట హరిక్రిష్ణ, మానాల రవి, గుండారం నాగరాజు, జెల్ల ప్రభాకర్, మహంకాళి బాబు, రంగోని రాజు, ఇస్కిల్ల ఐలయ్య, కత్తి రమేష్, ఐలేని మహేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, పైడిపల్లి శంకర్ , కోరుకొప్పుల సంపత్, మచ్చ కుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు



తెలంగాణ కెరటం: దౌల్తాబాద్ /రాయపోల్ ప్రతినిధ: జూన్ 19: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు బుధవారం మండల కేంద్రంలోని ఏఐసిసి మాజీ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి ఆప్యాయంగా ఒకరినొకరు తినిపించుకున్నారు అలాగే కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మరియు భారత్ న్యాయ యాత్ర ద్వారా ప్రజల యొక్క కష్టాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని బలపరచడం వలన కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిందని అలాగే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి పుంజుకుని 400 సీట్లు బీజేపీ సొంతంగా వస్తాయని చెప్పిన ప్రధాని మోడీ మరియు బిజెపి నాయకులకు చెమటలు పట్టించి ఇండియా కూటమి పుంజుకున్న ఘనత రాహుల్ గాంధీ కి దక్కుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో బావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు దశరథరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు మండల జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ భద్రయ్య కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గుడుగుపల్లి మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి కర్నాల శ్రీనివాస్ రావు ఆది బాలకృష్ణ గొల్ల ఎల్లయ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా
- కాంగ్రెస్ జిల్లా నాయకులు సల్కం మల్లేష్ యాదవ్








దుబ్బాక:జూన్19,(తెలంగాణ కెరటం): వీధుల్ని పరిశుభ్రంగా ఉంచడం. గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని,వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ జిల్లా నాయకులు సల్కం మల్లేష్ యాదవ్ అన్నారు.పోతారంతో పాటు చుట్టుపక్కల ఐదు గ్రామాలకు ఉచితంగా అంబలి పంపిణీ చేయాలన్న తన ఆశయాన్ని గౌరవిస్తూ తనతో సమానంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.బుధవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పోతారంలో సల్కం మల్లేష్ యాదవ్ చేతుల మీదుగా పోతారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులైన మాందాపురం రాజయ్య,ఎర్రోళ్ల కనకరాజు,బోనకొండ రవీందర్,కర్రోళ్ల ఎల్లయ్య లను శాలువాలు కప్పి సత్కరించి నగదు బహుమతిని అందజేశారు.అనంతరం అంబలి తయారీదారులు సందీప్ కిషన్,సుద్దాల స్వామి,ఆరేపల్లి కి చెందిన టెంట్ హౌస్ షెట్టి బాలరాజు,మైంటెనెన్స్ చేసిన మహమ్మద్ మషూర్ లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని,వారికి ఎలాంటి ఆపద కలిగిన తాను అండగా నిలబడతానని మల్లేశ్ యాదవ్ హామీ ఇచ్చారు.అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గదా రెండేళ్లుగా విద్య వాలంటీర్లకు తన సొంత ఖర్చులతో జీతం అందిస్తున్నానని పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. త్వరలోనే పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ ను అందిస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట సుద్దాల రాజు,వర్కుట్టి భూపతి,బాల్ రెడ్డి,గడిల రవీందర్ రెడ్డి,నీలంరెడ్డి,వినీత్ యాదవ్,జంపల్లి ఎల్లం,కొత్త రాజు,చేపూరి నర్సాగౌడ్ పలువురున్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గంలో కొండా సురేఖ పర్యటించారు



తెలంగాణ కెరటం నర్సాపూర్ ఇన్చార్జి జూన్ 19: మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మరియు పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు పర్యటించారు, నర్సాపూర్ పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది, అనంతరం కొల్చారం మండలంలో బడిబాట కార్యక్రమంలో,మండల ప్రజా పరిషత్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మరియు కొల్చారం మండల కేంద్రంలో నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సుహాసినీ రెడ్డి, రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శేష సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కమాలయపల్లికి మంత్రి సీతక్క రాక



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జూన్(19): మద్దూరు మండలంలోని కమాలయ పల్లి గ్రామానికి గురువారం మంత్రి సీతక్క వస్తున్నట్లు ఆ సంఘం జాతీయ సంస్థ అధ్యక్షుడు లింగపల్లి చంద్రశేఖర్ విలేఖర్లకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలయ పల్లి గ్రామంలో నెలకొల్పిన సావిత్రి బాయి పూలే, మరో విగ్రహాలను ఆవిష్కరించడానికి మంత్రి సాయంత్రం నాలుగు గంటలకు రానున్నట్లు తెలిపారు. అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధమలా యాదగిరి, వేల్పుల రాములు, మోతుకురి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ బంధాలను పెంచుతాయి



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 19 : మండల కేంద్రంలో నిర్వహించిన టువంటి జోనల్ స్థాయి క్రికెట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి మండల ఎస్సై కృష్ణారెడ్డి విజేతలు గా నిలిచిన మొదటి విజేత నుస్తులాపూర్ టీంను మరియు రెండో విజేతలుగా నిలిచిన రాంచంద్రపూర్ జట్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలలోనైన, జీవితంలోనైన గెలుపు ఓటమి లు సహజమని, క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరకంగా దృఢత్వానికి కారణమవుతాయని, యువత చెడు అలవాట్లను దూరం చేయడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మరియు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19: సంగారెడ్డి జిల్లా నారాయణాఖేడ్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మరియు జహీరాబాద్ ఎంపీ సురేశ్ కుమార్ షేట్కార్ శాసన సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం , మిన్సిపాల్ కార్యకలాపాలపై మున్సిపల్ కమిషనర్ ని అడిగి తెలుసుకున్నారు పట్టణ ప్రజల కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ఇప్పుడు వర్షాలు మొదలైనందున డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి పెట్టాలని అన్నారు . మున్సిపల్ కౌన్సిలర్ లు కఫ జనాలకు వైర్ ఇబ్బంది వచ్చినా దగ్గరుండి చూసుకోవాలి అని అన్నారు అనంతరం జహీరాబాద్ ఎంపీ గా గెలుపొందిన సురేష్ కుమార్ షేట్కార్ కి శాసన సభ్యులు మరియు మున్సిపల్ చైర్మన్ .వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్ లు తో కలిసి సన్మానించారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ . మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ .వైస్ చైర్మన్ శంకర్ సెట్ గారు.మున్సిపల్ కమిషనర్. కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నీటి పరీక్షలతోనే పరిశుభ్రమైన త్రాగు నీరు

### – కూటిగల్ గ్రామ కార్యదర్శి అనిత




తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జూన్(19): వర్షకాలంలో తప్పనిసరిగా నీటి పరీక్షలు చేసిన నీటినే గ్రామస్థులు తాగాలని మండలంలోని కూటిగల్ గ్రామ పంచాయితీ కార్యదర్శి అనిత గ్రామస్థులకు సూచించారు.ఈ సందర్భంగా అమే కూటిగల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామంలోకి సరఫరా అవుతున్నా మూడు రకాల నీటిని మిషన్ భగీరథ ఆధ్వర్యంలో అందించినా నిటి పరీక్షల కిట్టు ద్వార పరీక్షలు చేశారు.అనంతరం మాట్లాడుతూ గ్రామంలో మిషన్ భగీరథ ట్యాంక్ ద్వార సరఫరా అవుతున్నా నీటిలో ప్రతీ రోజు బ్లీచింగ్ పౌడర్ కలిపి గ్రామానికి సరఫరా చేస్తున్నామన్నారు. అదే విధంగా నెలలో మూడు సార్లు ఖచ్చితంగా వాటర్ మెన్ ట్యాంక్ ను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు.గ్రామంలో మిషన్ భగీరథ సర్వే 80 శాతం పూర్తి అయ్యిందన్నారు. మిగిలిన ఇళ్ళను మరో అయిదు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. మండలములోని కొన్నీ గ్రామాల్లో మిషన్ భగీరథ సర్వే నత్తనడక నడుస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రస్తుతం అంగన్వాడి, ఆశా కార్యకర్తలను వారు చేస్తున్నా పనిని చేసుకోకుండా అదనపు పనులు భారంగా పెట్టడంతో రెండు శాఖలకు అన్యాయం జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు విమర్శిస్తున్నారు. దీంతో అంగన్వాడి కేంద్రాల్లో, ఆసుపత్రిలో సేవలు అందించాల్సిన ఎక్కడ సరైనా విధులు నిర్వహించలేక సందిగ్ధంలో పడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో ప్రభుత్వ పని తీరు బాగాలేదని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇది ఇలా ఉండగా నెల నేల లక్షల జీతాలు తీసుకొని కేవలం వస్తున్నమా పోతున్నమా అన్నా రీతిలో విధులు నిర్వహిస్తున్నారు. చిరు ఉద్యోగులకు ఎటువంటి రెమ్యునారేషన్ ఇవ్వకుండా చేసే పని సరిగా చేయనియకుండా ఇబ్బందులకు గురి చేస్తూ జులుంతో మిషన్ భగీరథ సర్వేను చేయిస్తున్నారు. ఇటువంటి సర్వేలు పెట్టినప్పుడు చీరు ఉద్యోగులను వారి విధులకు ఆటంకం లేకుండా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

## హత్య కేసులో 08 మంది నిందితుల అరెస్ట్

### – వివరాలు వెల్లడించిన సిఐ సురేష్ బాబు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,19 : ఆస్తి తగాదాల కారణంగా ఈ నెల 16,వ తేదీన హత్యకు గురైన కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామానికీ చెందిన కోటే రాజేష్ హత్యకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసినట్లు కోరుట్ల సిఐ సురేష్ బాబు బుధవారం తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం మోహన్రావుపేట గ్రామానికి చెందిన కోటే రాజేష్, అతని తమ్ముడు కోటే రాకేశ్, అతని తండ్రి కోటే గంగరాజం, కోటే రాకేశ్ భార్య కోటే మానస, అతని చిన్నమ్మలు కోటే మల్లు, మంచాల లక్ష్మి, బాబాయిలు కోటే గంగరాజం, మంచాల రాజేశంల మధ్య భూమికి సంబంధించిన విషయంగా గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కోటే రాజేష్ అట్టి వివాదాస్పద భూమిలో బాత్రూం నిర్మిస్తుండగా, అట్టి విషయాలను మనసులో పెట్టుకొని కోటే రాకేశ్ అతని స్నేహితుడు లింగంపల్లి నరేష్ లు కలిసి ఈ నెల 16,వ తేది రాత్రి కోటే రాజేష్ ను అట్టి వివాదాస్పద భూమి వద్ద కత్తితో పొడిచి, సుత్తె, కర్రలతో కొట్టి చంపగా, మృతుడు కోటే రాజేష్ భార్య కోటే లాస్య పిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ కేసులో 08 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల ఎస్ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులను ప్రారంభించిన చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్...



తెలంగాణ కెరటం న్యూస్, చేగుంట మండల ప్రతినిధి: చేగుంట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ నిధుల నుంచి 5లక్షల రూపాయలు మంజూరు చేసిన సిసి రోడ్డు పనులను చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ ... చేగుంట మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచడం జరిగిందని చేగుంట మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరిగిందని చేగుంట ఎంపి పి మా సుల శ్రీనివాస్ అన్నారు.జిల్లాలోని చేగుంట మండలాన్ని ఒక ఆదర్శ మండలంగా అభివృద్ధి పరచడం జరిగిందని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాండు,అవుసుల కృష్ణ,ఆయిత అరవింద్,పుట్ట మహేష్, రామలింగం,దొడ్ల కృష్ణ,వంజరి శ్రీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూలి పురుగుల మాత్రలు విద్యార్థినులలకు వేయబడును.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: నేడు మధ్యాహ్నం తేదీ 20-6-2024 రోజున మధ్యాహ్నం 12'30 గంటలకు మెదక్ రోడ్డులోని తెలంగాణ రెసిడెన్షియల్ హాస్టల్లో నులిపురుగుల మాత్రలు విద్యార్థినీలకు వేయబడును కావున అందరూ తప్పకుండా హాజరు కాగలరని విజ్ఞప్తి. కుమారి డాక్టర్ హరిప్రియ పి ఎస్ సి ప్రగతి ధర్మారం.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వారం రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19: అధికారులను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, దుస్తుల పంపిణీపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేసి వారం రోజుల వ్యవధిలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తయ్యే విధంగా చూడాలని తెలిపారు. డివిజన్ల వారీగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకరించకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈనెల 28 లోగా పనులు పూర్తి చేయకపోతే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కుట్టిన దుస్తులు వివరాలు డి ఆర్ డి ఓ, విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దుస్తులు కుట్టే పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డీఈవో రాజు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## చెత్త కుప్పలో ఆడ శిశువు.

### – పుట్టిన శిశువును వదిలేసి వెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు.






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 19):నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగనూల్ రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన ఆడ శిశువును అమానుషంగా చెత్తకుప్పలో పడవేసి వెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అప్పటికే మృతి చెందిన శిశు మృతదేహాన్ని జిల్లా జనరల్ ఆస్పత్రి కి తరలించి మార్చూరులో ఉంచారు. ఈ అమానుశాన్ని చూసిన పలువురు మహిళలు కంటతడి పెడుతూ వదిలి వెళ్ళిన వ్యక్తులకు శాపనార్ధాలు పెట్టారు.

## బావిలో జారిపడి యువకుడు దుర్మరణం



దుబ్బాక:జూన్19,(తెలంగాణ కెరటం): రోడ్డు పక్కన మూత్ర విసర్జన చేద్దామని నిలిచిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి దుర్మరణం చెందాడు.ఈ ఘటన దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పనపల్లి గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరుగగా మృతదేహాన్ని బుధవారం ఉదయం వెలికి తీశారు.ఎస్ఐ వీ.గంగరాజు,స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.అక్బర్ పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన కుమ్మరి ప్రశాంత్ (26) కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం నవీన్ అనే స్నేహితుని సోదరి ఇంట్లో ఓ ఫంక్షన్ కు హాజరయ్యేందుకు శ్రీకాంత్,నాగరాజ్,పవన్ కుమార్ లతో కలిసి వెళ్లాడు.ఫంక్షన్ అనంతరం ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో అప్పనపల్లి గ్రామ శివారులోని రోడ్డు పక్కన మూత్రవిసర్జన చేసే క్రమంలో ప్రశాంత్ ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడ్డాడు.గమనించిన స్నేహితులు,స్థానికులు పోలీసులు,అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు.ఘటన స్థలికి చేరుకున్న వారు బావిలోని నీరు మోటార్ల ద్వారా ఖాళీ చేయించారు.బుధవారం ఉదయం మృతదేహం కనబడడంతో క్రేన్ సహాయంతో వెలికి తీశారు.పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాకలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు.మృతుడి తండ్రి సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నీట్ భారత దేశంలో అతి పెద్ద స్కామ్

**నీట్ పై సుప్రీం కోర్టు జడ్జ్ ద్వారా విచారణ చేయించాలి. .**
**24 లక్షల విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్న ఎన్టిఏ పై చర్యలు చేపట్టాలి.**
**నీట్ పరీక్ష నిర్వహణను ఏ రాష్టానికి ఆ రాష్టానికి అప్పగించాలి.**
**జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్**



: భారత దేశమంతా ఎలక్షన్ ఫలితాల మీద దృష్టి సారించిన టైంలో నీట్ రిజల్ట్స్ బయటికి వచ్చాయి. నీట్ రిజల్ట్స్ రావలసిన తేది 14.06.2024 కానీ, ఎలక్షన్ రిజల్ట్స్ రోజునే హడావిడిగా విడుదల చేశారని వైసిపి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. నీట్ పై సుప్రీం కోర్టు జడ్జ్ ద్వారా విచారణ చేయ్యించాలని, మెడికల్ వృత్తి లోకి వెళ్ళాలి అనుకునే విద్యార్థులకి ఎంట్రన్స్ డోర్ అయిన నీట్, భారత దేశంలో అతి పెద్ద స్కామ్ అని, నీట్ పరీక్ష అవకతవకలతో 24 లక్షల విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్న ఎన్టిఏ పై చర్యలు చేపట్టాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు.. నీట్ అనేది అతి కష్టమైన పరీక్ష, ప్రతి సంవత్సరం కేవలం ఒకరు లేదా ఇద్దరు మాత్రమే అల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధిస్తారు. కానీ ఈ సారి మాత్రం ఏకంగా 67 మంది అల్ ఇండియా లెవల్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఇలా ఉండగా రెండు మూడు ర్యాంక్ లు సాదించిన వారు మొత్తం 720 మార్కులకు గాను 719, 718 సాధించారు. కానీ నీట్ పరీక్ష చరిత్రలో ఇటువంటి ఫలితాలు ఎప్పుడు రాలేదు. 8 మంది విద్యార్థులకు ఒకే ఎక్సామ్ సెంటర్ నుండి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ రావటం బట్టే తెలుస్తుంది నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన లోపాలను బయట పెడుతుంది.ఎన్టిఏ చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవటానికి 14.06.2024 న కాకుండా 04.06.2024 ఎలక్షన్ ఫలితాల రోజునే నీట్ పరీక్ష రిజల్ట్స్ కూడా విడుదల చేయటం వెనుకాల కుట్ర దాగిఉంది.టెక్నికల్ సమస్య వలన పరీక్ష నిర్వహించాల్సిన టైమ్ కన్నా లేటుగా నిర్వహించి మరియు ముగించాల్సిన సమయంలోనే పరీక్ష ముగించగా,
సమయం కోల్పోయిన విద్యార్థులు కోర్టుని ఆశ్రయించగా హడావిడిగా %చీూూ%వారు సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్క్స్ కలుపుతామని ప్రకటించింది దీనివలన మెరిట్ స్టూడెంట్స్ నష్టపోయారు. దేశ వ్యాప్త ఆందోళనలతో ఎన్టిఏ గ్రేస్ మార్క్స్ ను తొలగిస్తున్నామ అని తెలిపింది.నీట్ పరీక్ష నిర్వహణలో విఫలమైన ఎన్టిఏ పై సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జ్ ద్వారా విచారణ జరిపించి దీని వెనుక ఉన్న ఎంతటివారినైనా వదిలిపెట్టకుండ దేశ ద్రోహం కింద శిక్షించాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. నీట్ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వాళ్ళక అండగా ఉంటామన్నారు.

## డ్రింక్ప్రైమ్ ప్రీమియర్ లీగ్‌లో 'ఫైటర్ స్టార్స్' విజయం – విజేత టీమ్ కు లక్ష బహుమతి అందజేత




– అపార్ట్‌మెంట్, ఇంటర్ – లోకాలిటీ క్రికెట్ టోర్నమెంట్ అయిన డ్రింక్ప్రైమ్ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) 2024లో ఫైటర్ స్టార్స్ విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన ఫైటర్ స్టార్స్ జట్టుకు లక్ష బహుమతి అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ఉన్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, క్రికెట్ క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న పది జట్లు పాల్గొన్నాయి. ఫైటర్ స్టార్స్ నుంచి అమెర్ జాంటీ, సన్ రైజర్స్ ఎలెవెన్ నుంచి నితీష్ బోయా ఉత్తమ బ్యాట్స్‌మెన్, బౌలర్‌గా నిలిచారు. ఒక్కొక్కరికి పది వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా డ్రింక్ప్రైమ్ సీఈవో, సహ వ్యవస్థాపకుడు విజయేందర్ రెడ్డి ముత్యాల మాట్లాడుతూ హైదరాబాద్‌లో డ్రింక్ప్రైమ్ ప్రీమియర్ లీగ్ నిర్వహించడం నిజంగా ప్రత్యేకమైనదన్నారు. ఈ టోర్నమెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనన్నారు. డ్రింక్ప్రైమ్ కమ్యూనిటీ కోసం అద్భుతమైన ఈవెంట్‌లను ప్లాన్ చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డ్రింక్ప్రైమ్ సహ వ్యవస్థాపకుడు మానస్ రంజన్ హోటా మాట్లాడుతూ విజేత జట్టుకు అభినందనలు తెలిపారు. డ్రింక్ప్రైమ్ ప్రీమియర్ లీగ్ నిర్వహించేందుకు ముందుకు వచ్చినప్పుడు మా మదిలో ఉన్నది ఒక్కటేనన్నారు. అది మా కోసం ఎంతో చేసిన సంఘానికి ఎంతో కొంత తిరిగి అందించడమేనన్నారు. ఇది కేవలం క్రికెట్‌కు సంబంధించినది మాత్రమే కాదని, ఇది ఆటపై మాకున్న ప్రేమ ద్వారా ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడేనని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కృషిచేసిన నాయకుడు రాహుల్ గాంధీ



ప్రత్యేక

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కృషి చేసిన మహా నాయకుడు రాహుల్ గాంధీ అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు బుధవారం మంథని పట్టణంలోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో మంథని మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశం మొత్తం పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పార్లమెంట్లో ప్రస్తావిస్తూ పాలకులకు కళ్ళు తెరిపించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినటువంటి వ్యక్తి అని అన్నారు.2004 మరియు 2009 లో రెండుసార్లు ప్రధానమంత్రి పదవి అవకాశం వచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ వద్దన్నా నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసినటువంటి నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు విశిష్ట గుర్తింపు అయినటువంటి ఆధార్ కార్డు ఉపాధి హామీ , నిర్భయ లాంటి చట్టాలను ఆలోచన చేసింది రాహుల్ గాంధీ అని కొనియాడారు.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఈ దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జి. హెచ్. ఎం. సి. పారిశుద్ధ కార్మికులకు పండ్లు పంపిణీ



తెలంగాణ కెరటం, జూన్ 19, మందమర్రి: రాయ బరేలి పార్లమెంట్ సభ్యుడు , రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు యువ నాయకులు గడ్డం వంశి నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశానుసారం. హైదరాబాదులోని అమీర్పేట్ జి. హెచ్. ఎం. సి. పారశుద్ధి కార్మికులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అదేవిధంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ.... నిన్నటి త్యాగాలకు వారసుడు, రేపటి తరానికి మార్గదర్శకులు, భారతదేశాన్ని ప్రగతిశీల భవిష్యత్తు వైపు నడిపించగలిగే ఏకైక వ్యక్తి, నవ యువ నాయకుడు రాహుల్ గాంధీ అని తెలియజేశారు.

## చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా బుధవారం రామాయంపేటలో శివాజీ విగ్రహానికి హిందూ బంధువులు పాలాభిషేకం, పూలమాలలు చేయడం జరిగింది. ఆ రోజుల్లో చత్రపతి శివాజీ మహారాజ్ చేసినటువంటి సేవలను స్మరించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పుట్టి మల్లేశం, నవాత్ రాజు,శంకర్ గౌడ్, దయానంద రెడ్డి,దామోదర్ రావు,కొడపర్తి నరేందర్ చారి, దిలీప్,కార్తీక్, గిరి, నాంపల్లీ,తదితరులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరితే ఉచిత పాఠ్యపుస్తకాలు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: మెదక్ జిల్లా రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి చెప్పారు. బుధవారం కళాశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ అనుభవం గల అధ్యాపకులచే విద్యా బోధన అందించడం జరుగుతుందన్నారు. ప్రతి సబ్జెక్టుకు అనుభవం గల అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. కళాశాలలో అన్ని రకాల వసతులు, విద్యార్థులకు కల్పించడం జరుగుతుందన్నారు. కళాశాలలో జనరల్ కోర్సులతోపాటు వృత్తివిద్య కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆయన చెప్పారు. ప్రతి గ్రూపులో పరిమితి స్థాయిలో సీట్లు మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు 10వ తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని ఈ సందర్భంగా కోరారు. తెలుగుతోపాటు ఇంగ్లీష్ మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: నిజాంపేటమండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద ఏఐసీసీ మెంబర్ రాయబరేలి ఎంపీ రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు మారుతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశ సేవకై తమ ప్రాణాలను అర్పించారన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా దేశ ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, మారుతి, వై వెంకటేష్ గౌడ్, నజీర్,మసూద్, ఎంపీపీ సిద్ధ రాములు, అమర సేనా రెడ్డి, వినోద్,కాకి రాజయ్య,మోహన్ రెడ్డి, రామ్ చందర్,రమావత్



శ్రీనివాస్, నార్లపూర్ నాగరాజు, కనకరాజు,లద్ద రాజగోపాల్, జెల్ల లక్ష్మణ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బాబు, వై వెంకటేశం, చిన్న అంజా గౌడ్, మధుసూదన్ రెడ్డి, మంగిల్పల్లి యాదగిరి, బాజీ రమేష్, నరసింహారెడ్డి, బోయిని చంద్రం, ఎల్లం, శ్రీకాంత్ గౌడ్, కన్నాపురం బాగా గౌడు, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలి

**– అంగన్వాడీ కేంద్రాలను 20 లక్షల వ్యయంతో నిర్మిస్తాం.**

**– ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,(జూన్ 19): ప్రతి అంగన్వాడీ కేంద్రానికి ప్రభుత్వ బిల్డింగులను 20 లక్షల వ్యయంతో నిర్మిస్తామని, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీయులకు పౌష్టికాహారం అందించాలని, డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని బాలసదన్ లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను సిడిపిఓ ధమాయంతి అంగన్వాడీ టీచర్లు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలని ప్రతి 3 నెలలకు ఓసారి ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు నిర్వహించాలని అన్నారు అంగన్వాడి టీచర్లు కేంద్రాల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నేత, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

**– పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ.**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 19): కాంగ్రెస్ పార్టీ యువ నేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కేక్ కట్ చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా భారత దేశంలో పర్యటించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజాసంరక్షణ కు కృషి చేసినటువంటి మహానాయకుడు రాహుల్ గాంధీ అని, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కుల



కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి యువనేత రాహుల్ గాంధీ అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యం లో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



తెలంగాణ కెరటం, జూన్ 18, మందమర్రి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 54 వ జన్మదినం సందర్భంగా చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మందమర్రి మనోవికాస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేసి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా మందమర్రి పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో కేకు కట్ చేసి, విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇప్పించిన సోనియా గాంధీ కుమారుడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన జరుపుకోవడం చాలా ఆనందంగా భావిస్తూ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరడం జరిగింది అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమలరెడ్డి ,పైడిమల్ల నర్సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ పుట్టినరోజు ని ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకులు యువ నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరుపుకోవడం జరిగింది. త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబం. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంభం రాహుల్ గాంధీ కుటుంభం. అని అలాగే దేశానికి రాహుల్ గాంధీ ఇంకా మరెన్నో సేవలు అందించాలని అగ్రనేతగా కొనసాగాలని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ .పాషా ,ఎర్ర రాజు,ఎండీ .ఇషక్, సంగి నదీ,బండి శంకర్,శామ్యూల్,బత్తుల సతీష్,రంజిత్,ప్రభాకర్,శ్రీనివాస్,శివరామ కృష్ణా కాంగ్రెస్ యువ నాయకులు రాయబారపు కిరణ్,సుద్దాల రాజ్ కుమార్,వెంకటేష్,తిరుపతి,శశిధర్,సాగర్, జవిద్,రాంబాబు, శేఖర్, సురేందర్, అన్వేష్, విజయ్, కిరణ్, రాజేష్, సాత్విక్, వేణు,ప్రదీప్, పాని,మహిళ నాయకులు బత్తుల సరిత,సమత , మనో వికాస్ ప్రధానోపాధ్యాయులు సురేఖ, జ్యోతి, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వంతో మాట్లాడి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం..!

**– యూనియన్ కు సంపూర్ణ అండదండలు అందిస్తా..!**




తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి :– టి.వై.జె.ఎఫ్ ఛాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు,టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ జితేందర్ రావు. ఈ పోటీ ప్రపంచంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తామేంచుకున్న రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేస్తే విజయం తథ్యం అని టీ.వై.జె.ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ శ్రీ పి.వి ప్రభాకర్ రావు అన్నారు.సోమవారం హైదరాబాదులో జరిగిన టి.వై.జె.ఎఫ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పలుకుబడి మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.అంతే కాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు అవకాశం ఉన్న దగ్గర డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకు కృషి చేస్తానని అన్నారు.యూనియన్ కార్యకలాపాలలో తన అండదండలు ఎప్పుడూ ఉంటాయని,యూనియన్ అభివృద్ధిలో తన సేవలు ఎల్లప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన జర్నలిస్టులకు తమ యూనియన్ ఆహ్వానం పలుకుతుందని ఉత్సాహం ఉన్నవారు తమ యూనియన్ లో చేరవచ్చు అని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.అంతే కాకుండా టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు గారిని ఆయన అభినందించారు. అహర్నిశలు,24 గంటలు యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై ఆలోచించే జితేందర్ రావు గారి ఆలోచనలను ఆయన వివరించారు.రాష్ట్ర నాయకత్వానికి,జిల్లాల నాయకత్వాలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా యూనియన్ లో చేరిన జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు.అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు,డాక్టర్ తనుగుల జితేందర్ రావు గారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ యూనియన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ముందు ఉంటామనీ టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు,డాక్టర్ తనుగుల జితేందర్ రావు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ముందు వరసలో ఉంటుందని అన్నారు.అక్రిడేషన్, నాన్అక్రిడేషన్ అన్న తేడాలతో నూతనంగా జర్నలిజం లోకి వస్తున్న జర్నలిస్టులను నిరుత్సాహపరుస్తున్నారని ఆయన నిరసన వ్యక్తం చేశారు.తమ యూనియన్ లో అలాంటి తేడాలు ఉండవని ఆయన అన్నారు.అర్హత కలిగిన మహిళా జర్నలిస్టులు జర్నలిజంలోకి రావడం ఎంతో శుభప్రదం అని ఆయన ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.పురుషులతో పోటీపడి మహిళా జర్నలిస్టులు సమస్యలను వెలుగులోకి తేవడంలో తాము సైతం ముందుకు రావడం అభినందనీయమన్నారు. అర్హత కలిగిన అక్రిడేషన్,నాన్అక్రిడేషన్ జర్నలిస్టులకు సమ న్యాయం తమ యూనియన్ లో ఉంటుందని అన్నారు.త్వరలోనే ప్రభుత్వ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసుకొని తమ యూనియన్ జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన రాయితీలు, ఉపయోగాలను కచ్చితంగా అందేలా కృషి చేస్తామని అన్నారు.టీ.వై.జె.ఎఫ్ యూనియన్ లో ఇప్పటివరకు ఉన్న జిల్లాల బాడీ నాయకత్వం సమన్వయంతో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ప్రతి జిల్లాల అధ్యక్షులను అభినందించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నూతనంగా టీ.వై.జె.ఎఫ్ యూనియన్ లో చేరిన జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర నాయకులు,జిల్లాల నాయకులు,మహిళా జర్నలిస్టు సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అధినేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కేకును కోసి పుట్టినరోజు సంబరాలు జరుపుకోవడం జరిగింది

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేకును కోసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నారాయణఖేడ్ నియోజకవర్గం. సిర్గాపూర్



సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ %ు% కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పిల్లలతో కలిసి చెట్లు నాటడం జరిగింది అనంతర స్కూల్ ని సందర్శించి ఉపాధ్యాయులని వివరాలు అడిగి తెలుసుకున్నారు ..విద్యార్థుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని , హాస్టల్ లో ఆహారం సరిగ్గా అందేలా చూడాలని ఆదేశించారు ఏ అవసరం ఉన్న తనకి తెలియచేయాలని అన్నారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు ఎంపీడీవో మధుసూదన్ రావు.గారు. ఎంఈఓ శంకర్ గారు.మాజీ సర్పంచ్ స్వప్న శంకర్ గారు.మహేశ్వర సెట్ ప్రధానోపాధ్యాలు.ఏపీఓ బస్వరాజు.ఎంపీపీ మహిపల్ రెడ్డి.సాబేర్ హన్మాండ్లు.పెంటయ్య. గౌతమ్ రవి. తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ని కలిసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19: హైద్రాబాద్ లో గల మంత్రి కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి మరియు ఫైనాన్స్ ,ప్లానింగ్ మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మంత్రి గారిని కలిసి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని విద్యుత్ సంబంధిత సమస్యలను మరియు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు ముఖ్యంగా విద్యుత్ సమస్యల గురించి వివరిస్తూ గత ప్రభుత్వం నియోజకవర్గంలో విద్యుత్ సంబంధిత పనులు పట్టించుకోలేదని నియోజకవర్గంలో విద్యుత్ లైనింగ్ సమస్యల వల్ల గ్రామాల్లో విద్యుత్ అంతరాయలు వస్తున్నాయని తెలియచేసారు .విద్యుత్ సమస్యల మరియు ఇతర అభిౖవృది పనుల పరిష్కారనికి కావాల్సిన వాటిని వినతి పత్రం ద్వారా అందించి అవసరమైన నిధులను మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగిందని అన్నారు..

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మహబూబ్ నగర్ లోనీ కార్తీక్ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంకూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డిని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. అంకుర్ గ్రామం నుంచి వనపర్తికి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వెంకటేశ్వర్ రెడ్డి మోటార్ సైకిల్ కు కుక్క అడ్డు తగలడంతో కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు కుడి కాలు విరిగిపోయింది. దాంతో ఆయనను మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ కార్తీక్ న్యూరో ఆసుపత్రికి తరలించారు విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే..తూడి మేఘారెడ్డి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి చేరుకొని బాధితుడు వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు కార్యక్రమంలో వెల్టూరు తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జయపాల్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కంగ్టి లో ఘుంగాన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో బుధవారం పిఏసిఎస్ చైర్మన్ మారుతి రెడ్డి , పట్టణ అధ్యక్షుడు చంద్ర రెడ్డి , మాజీ పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ పాటిల్ మరియ కాంగ్రెస్ నాయకులు సమక్షంలో కేక్ కాట్ చేసి చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ

మన దేశంలో అలుముకున్న చీకట్లను చీల్చుకుంటూ ఉదయిస్తున్న సూర్యుడు మన ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు. భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్ర, ఆర్థిక సమస్యలు, సామాజిక అసమానతలు తొలగాలని న్యాయ్ యాత్ర లాంటి చారిత్రాత్మకమైన కార్యక్రమలు నిర్వహించి దేశ ప్రజలను ఒకటి చేసిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని తెలిపారు . ఈ కార్యక్రమం లో భూమా రెడ్డి.చెన్న బసప్ప జగదీష్ పాటిల్ మనిక్ పాటిల్.సంతోష్ పాటిల్.కుపెందర్ రెడ్డి సంతోష్ పాట్నా.మొగులప్ప శ్రీను రెడ్డి.నర్సింలు.విఠల్ విజయ్.తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి.



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ నివాసంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా వారిని కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి. గుండె రావు. శంకర్ ముదిరాజ్. తాహిర్ అలీ.జానీ పటేల్. కొండల్ రెడ్డి. వీరన్న. అంజిరెడ్డి. శివారెడ్డి. సాయిరెడ్డి. ఫయాజ్. అల్లా బకాష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎంపీ సురేష్ షేట్కార్ గారి ఆధ్వర్యంలో యువనేత ఏక్ నాథ్ జన్మదిన వేడుక



తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19: సంగారెడ్డి జిల్లా నారాయణాఖేడ్ నియోజికవర్గం సిర్గాపూర్ మండలం చీమల్ పాడ్ గ్రామానికి చెందిన యువనేత ఏక్ నాథ్ గారి జన్మదిన సందర్బంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ గారి స్వగృహంలో సురేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్, యువనేత సాగర్ షేట్కార్, పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి గార్ల సమక్షంలో యువనేత ఏక్ నాథ్ గారి చేత కేక్ కాట్ చెయంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## తాండూర్ పట్టణ కేంద్రం లో ద్విచక్ర వాహనాలు దొంగతనం చేస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్19) వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ కేంద్రంలో గత కొన్ని రోజుల నుంచి ద్విచక్ర వాహనాలు దొంగతనం చేస్తూన్న ఇద్దరు యువకులను పట్టుకున్న పోలీసులు వారి దగ్గర నుండి ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వాల్వో ఆపరేటర్లకి సమాన వేతనాలు ఇవ్వాలి



తెలంగాణ కెరటం, జూన్ 19, మందమర్రి: మందమర్రి ఏఐటీయూసీ బ్రాంచి కార్యాలయం లో కేకేఓసి లో ఆర్. వి. ఆర్.కంపనీ ఆపరేటర్ల జీతాలు సమస్యలపై సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులు ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి అక్బర్ అలి మాట్లాడుతూ వాల్వో ఆపరేటర్ లకు పనికి సమాన వేతనాలు ఇవ్వాలని మాట్లాడారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మె నిర్వహిస్తామని అన్నారు ఈ సమావేశంలో సలేంద్ర సత్యనారాయణ మందమరి బ్రాంచ్ సెక్రటరీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ మందమరి కాంట్రాక్ట్ వర్కర్స్ సెక్రటరీ జెట్టి మల్లయ్య అసిస్టెంట్ సెక్రటరీ వెల్లి ప్రభాకర్ కేకేఒసి ఫిట్ సెక్రటరీ రాజేష్ యాదవ్ ఆర్కేపి బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ ఇప్పకాయల లింగయ్య కేకే ఓసి కాంట్రాక్ట్ వర్కర్స్ ఫిట్ సెక్రెటరీ గోలేటి రాజకుమార్, యాదన్న రాయమల్లు తదితర ఆర్ వి ఆర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## కాకినాడలో డయేరియా కలకలం

కాకినాడలో డయేరియా విజృంభిస్తోంది. బెండపూడి గ్రామంలో 40 మంది కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వీరిలో చిన్న పిల్లలు ఉన్నారు. బావిలో నీళ్లు తాగి అస్వస్థతకు గురైనట్లు సమాచారం.

బెండపూడి ఆరోగ్య కేంద్రానికి తరలించి బాధితులకు చికిత్స అందిస్తున్నారు. డయేరియా కేసులు పెరుగుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి




తెలంగాణ కెరటం:నారాయణాఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సిర్గాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాహుల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గౌరవ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ ని కట్ చేసి సంబరాన్ని జరుపుకున్నారు అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ దేశానికి భవిష్యత్తు రాహుల్ గాంధీ గారు అని ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యం తో ఉండాలని ప్రార్థించారు కార్యక్రమంలో శాసన సభ్యులతో.మాజీ సర్పంచ్ స్వప్న శంకర్ గారు.మహేశ్వర సెట్.సాబేర్ హన్మాండ్లు ,పెంటయ్య.గౌతమ్ జైరాజ్. మంగలి రవి తదితరులు పాల్గొన్నారు

## యువత అగ్ని వీర్ ను సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: నపర్తి జిల్లా దేశ రక్షణతో పాటు మంచి క్యారీర్ సాధించడానికి యువత అగ్నివీర్ ను సద్వినియోగం చేసుకోవాలని వాయుసేన రిసోర్స్ పర్సన్, కల్నల్ వి. సందీప్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం వనపర్తి జిల్లాలోని బాలుర డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో హాల్లో ప్రిన్సిపాల్ ఎన్.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అగ్నివీర్ అవగాహన సదస్సులో కల్నల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అగ్నివీర్ పై పూర్తి అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. 17 నుంచి 21 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి యువకులు అగ్నివీర్ లో చేరి దేశ రక్షణలో తమవంతు పాత్ర పోషించడమే కాకుండా ఉపాధి పొందవచ్చు అన్నారు. అగ్నివిర్ లో వాయుసేన, నేవి, ఆర్మీ అనే మూడు విభాగాలు ఉంటాయని తెలిపారు. ఎంపిక అయిన రోజు నుండి నెలకు రు. 30,000 జీతము ప్రారంభం అవుతుందని ఆరు నెలలు శిక్షణ పూర్తి అయ్యాక 3 సంవత్సరాల 6 నెలలు సర్వీస్ చేయాల్సి ఉంటుందన్నారు. అగ్నివీర్ లు సాయుధ దళంలో విశిష్టమైన ర్యాంకును కలిగి ఉంటారని, 4 సంవత్సరాల వ్యవధి పూర్తి అయిన తర్వాత ఇతర రంగాలలో ఉపాధికోసం క్రమశిక్షణ, చైతన్యవంతమైన, ప్రేరేపిత మరియు నైపుణ్యం కలిగిన వర్క్ ఫోర్స్ గా సమాజానికి తిరిగి వెళతారని తెలిపారు. 4 సంవత్సరాల తర్వాత అగ్నివీర్ లకు రూ. 11.71 లక్షల సేవానిధి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

దేశంలో ప్రతి ఒక్కరూ దేశరక్షణలో సైనికులుగా కొంత కాలం సేవలు అందించేందుకు , పటిష్టమైన దేశభద్రత కొరకు అగ్నివీర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాస్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి , ఎన్.ఎస్.ఎస్. అధికారి ధాం సింగ్, లెక్చరర్ ఉమా, ఇతర లెక్చరర్లు, ఎన్.సి.సి. క్యాడేట్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




దుబ్బాక:జూన్19,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మరియు భారత్ న్యాయ యాత్ర ద్వారా ప్రజల యొక్క కష్టాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని బలపరచడం వలన కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిందని అలాగే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియా కూటమి పుంజుకుని 400 సీట్లు బీజేపీ సొంతంగా వస్తాయని చెప్పిన ప్రధాని మోడీ కి మరియు బిజెపి నాయకులకు చెమటలు పట్టించి ఇండియా కూటమి పుంజుకున్న ఘనత రాహుల్ గాంధీ కి దక్కుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో బావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, మంద చంద్రసాగర్,టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి బాలా గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, కె రవీందర్,బాల్తే వెంకటేశం,ఉత్తం నరేష్,కే జగన్ , కే స్వామి, షేర్ పల్లి స్వామి, ఏల్లన్న గారి మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి గ్రామ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి ముదిరాజ్, జీడిపల్లి రమేష్, బిక్షపతి గౌడ్, గడ్డం యాదగిరి , బాలకృష్ణ, కే స్వామి, నగేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తైవాన్‌కు అమెరికా సాయుధ డ్రోన్లు



ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా ఉపయోగించిన కొన్ని ఆయుధాలను తైవాన్ పొందుతుంది. అమెరికా వాటిని తైవాన్‌కు విక్రయిస్తుంది.

ఈ డీల్ మొత్తం విలువ 60 మిలియన్ డాలర్లు. ఇందులో భాగంగా 720 స్విచ్‌బ్లేడ్ డ్రోన్‌లు, ఫైర్ కంట్రోల్ సిస్టమ్, 291 ఆల్టన్ 600ఎం లొటరింగ్ వెపన్స్‌ను అందించనున్నారు.

ఇదిలా ఉంటే తైవాన్ ను ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో ఉన్న చైనా.. అమెరికా చర్యలు మింగుడుపడటం లేదు.

## కొబ్బరి మొక్కల పంపిణీ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 19): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా డాక్టర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని గ్రామాల్లో కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది సురేందర్ మాజీ సర్పంచ్ పానుగంటి మనోహర్, మహమ్మద్ సుల్తాన్, మహమ్మద్ ముస్తాక్, మేడిశేటీ కృష్ణయ్య కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 19): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల కేంద్రంలోని రూరల్ సోషల్ టెక్నికల్ వర్క్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ అమ్రాబాద్ మండల జడ్పిటిసి డాక్టర్ అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ మండల కేంద్రంలోని రూరల్ సోషల్ టెక్నికల్ వర్క్ ఉచితంగా కుట్టు శిక్షణ నేర్పించి వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేయడం వారు జీవనోపాధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుట్టు మిషన్ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు ,పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో "ఫీజుల నియంత్రణ" చట్టాన్ని అమలుపర్చాలి.

**– బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దేగ అనిల్ కుమార్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 19): విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు విద్యనందించాలని.రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాం, పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి "వేల రూపాయలను" తీసుకుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు "చోద్యం"చూస్తున్నారని.విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం పేద,మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎక్కడా అమలుపర్చడం లేదని.అమలుపర్చని పాఠశాలలపై చర్యలు తీసుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎం.ఈ.వో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల మొక్క పిల్లలకి పూర్తి రాయితీతో కూడిన విద్యను అందించాలని అన్నారు అదేవిధంగా నిట్ పరీక్ష ను రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.

## తైవాన్‌కు అమెరికా సాయుధ డ్రోన్లు

ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా ఉపయోగించిన కొన్ని ఆయుధాలను తైవాన్ పొందుతుంది.

అమెరికా వాటిని తైవాన్‌కు విక్రయిస్తుంది. ఈ డీల్ మొత్తం విలువ 60 మిలియన్ డాలర్లు. ఇందులో భాగంగా 720 స్విచ్‌బ్లేడ్ డ్రోన్‌లు, ఫైర్ కంట్రోల్ సిస్టమ్, 291 ఆల్టస్ 600ఎం లొటరింగ్ వెపన్స్‌ను అందించనున్నారు.

ఇదిలా ఉంటే తైవాన్ ను ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో ఉన్న చైనా.. అమెరికా చర్యలు మింగుడుపడటం లేదు.

## దుబ్బాక లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**– రాబోయే రోజుల్లో బావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారు**

**– కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మండల అధ్యక్షుడు కొంగరి రవి**






దుబ్బాక:జూన్19,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏఐసిసి మాజీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మరియు భారత్ న్యాయ యాత్ర ద్వారా ప్రజల యొక్క కష్టలు తెలుసుకున్నరన్నారు.

రాబోయే రోజుల్లో బావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొంగరి రవి, ఉపాధ్యక్షులు కడుదూరి నరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు నర్మెట ఏసు రెడ్డి, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ ఆకుల భరత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్‌లి, ఉపాధ్యక్షులు కడవెరుగు గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాస మధు, దుబ్బాక మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దుబ్బాక పరశురాములు, తోట్ల చంద్రం, దుబ్బాక మున్సిపల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజబింకర్ బాలరాజు, అనంతుల స్వామి, మిరుదొడ్డి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు






(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జూన్ 19 : జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి, రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఘట్ కేసర్ కేంద్రం లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో కౌన్సిలర్లు కడుపులో మల్లేష్, కుతాడి రవీందర్, మహిళా నాయకురాలు సగ్గు అనిత, శ్రీనివాస్ మాజీ సర్పంచ్, వెంకటేష్ ముదిరాజ్ , ఉల్లి ఆంజనేయులు యాదవ్, కట్కూరి నర్సింగరావు, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, బర్ల దేవేందర్ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్, ఏమ్ ఎస్ కె నాయకులు బొక్క సంజీవరెడ్డి, మీసాల సుధాకర్ రావు, మెరుగు నరేష్ గౌడ్, మోత్కుపల్లి శ్రీను, సేవాదళ్ రాజరత్నం, కడపోల్ల సుధాకర్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్య వైద్యం సాగునీరు పరిశ్రమల పై ప్రత్యేక దృష్టి.

**– పాఠశాల లో మౌలిక వసతుల కోసం 70 లక్షల కేటాయిస్తాం.**

**– ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (జూన్ 19): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలను బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యా, వైద్యం, సాగునీరు, పరిశ్రమల ఏర్పాటు వంటి వాటిపై తాను ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. పాఠశాలలో మౌలిక వసతుల కోసం 70 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెంచాలని అని అన్నారు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్ కుమారుని అచ్చంపేట హైస్కూల్లో ఆరవ తరగతిలో చేర్పించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని తల్లిదండ్రులను ఎమ్మెల్యే సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు న్యాయమైన విద్య అందుతుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకై ముఖ్యమంత్రి పాఠశాల భవనాలు పునర్నిర్మాణానికి 2000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని



తెలిపారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న బడులను మూసి వేయవద్దని ప్రభుత్వం నిర్ణయించిందని, 11 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీకి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల విడుదల చేయడం జరిగిందని అన్నారు.

సమస్యల పరిష్కారానికి త్వరలో విద్యా కమిషన్ మరియు వ్యవసాయ కమిషన్ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభించి విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు అధికారులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు మండల విద్యాధికారి రామారావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ గ్రామం లో గల ప్రభుత్వ ఆసుపత్రి ని అకస్మాత్తుగా సందర్శించిన మరియు జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సిర్గాపూర్ గ్రామం లో గల ప్రభుత్వ ఆసుపత్రి ని అకస్మాత్తుగా సందర్శించిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆసుపత్రి లో గల రిజిస్టర్ ని తనిఖీ చేసి సిబ్బంది అటెండ్స్ తనిఖీ చేశారు.డాక్టర్ ని పిలిచి ఆసుపత్రి లో రోగుల సంఖ్య వలకి చేస్తున్న ట్రీట్మెంట్స్ మరియు మెడిసిన్ సప్లై గురించి అడిగి తెలుసుకున్నారు రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని.వలని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు సిబ్బంది విధుల్లో క్రమంతప్పకుండ ఉండాలని ఆదేశించారు సిర్గాపూర్ మండల సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి సమావేశం లో శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్క శాఖ జనాలకు ఇబ్బంది కలగకుండా చూడాలని విధుల్లో అలసత్వం వహిస్తే సహించబోమని అన్నారు ప్రతి ఒక్క శాఖతో త్వరలో రివ్యూ మీటింగ్ పెడతానని మీరందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు . సమావేశం అనంతరం పదవి కాలం ముగిసినందున ఎంపీపీ గారిని మరియు ఎంపీటీసీ లను శాసన సభ్యులు సన్మానించడం జరిగింది పదవి కాలం ముగియడం తోనే మీ బాధ్యత తిరిపోయిందని భవించవద్దని ప్రతి రోజు మీరు నేను జనాల బాగు కోసం పని చేయలనిఅన్నారు 5 సంవత్సరాలు పూర్తి చేస్కు నందుకు అభినందనలు తెలిపారు . కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన్ రావు .ఎంపీపీ మహిపల్ రెడ్డి.వైస్ ఎంపీపీ ప్రయాగ బాయి.ఎంపీటీసీ లు మరియు తదితరులు పాల్గొన్నారు మాజీ సర్పంచ్ స్వప్న శంకర్ గారు ,ఎంపీటీసీ పిరప్ప , మహేశ్వర సెట్ , యెస్ సి సెల్ అధ్యక్షులు



కృష్ణ , జైరాజ్ ,రవి పాటిల్ తదితరులు పాల్గొన్నారు

## ఎర్రవల్లి లో కొనసాగుతున్న క్రికెట్ పోటీలు




తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూన్ 19: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఎర్రవల్లి గ్రామ స్పోర్ట్స్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ టోర్నమెంటు గత వారం రోజుల నుండి కొనసాగుతోంది. బుధవారం రోజు వరదరాజ్ పూర్,చేబర్తి జట్లు తలపడ్డాయి. ఇందులో వరదరాజ్ పూర్ 10 ఓవర్ల లో 52 పరుగులు చేయగా, చేబర్తి జట్టు 06 ఓవర్ల లో 53 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి స్పోర్ట్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ టోర్నమెంట్ లో ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఉంటుందని,ఈ మ్యాచ్ లో మ్యాన్ అఫ్ ద మ్యాచ్ గ్యార హర్ష వర్ధన్ కు 03 వికెట్స్ తీయడంతో,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కప్ చేబర్తి సీనియర్ క్రికెట్ ప్లేయర్ గ్యార శ్రీశైలం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ కృష్ణ,క్రీడాకారులు రమేష్, కరుణాకర్,శ్రీకాంత్,మహేష్,కార్తీక్,మల్లేష్,వేణు గౌడ్,ప్రవీణ్,బాలరాజు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్లో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్య తీసుకోవాలి








తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19: ప్రభుత్వ వైద్యులు సంతకం ఒకచోట..ఉద్యోగం మరొకచోట. ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్ల కొరత ఉండడం వలన ప్రజలకు సరైన వైద్యం అందడం లేదు. రోగులకు చూసేది గవర్నమెంట్ హాస్పిటల్లో పంపించేది ప్రైవేట్ హాస్పిటల్ కి హాస్పిటల్లో డిజిటల్ సంతకాలు పెట్టేలా ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ హాస్పిటల్లో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అలాగే డి.సి.హెచ్.ఎస్ విజయలక్ష్మి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సోషలిస్ట్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి భానోత్ రవి, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు మదన్ లాల్, టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాసిం ఆలీ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేస్తూ ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్ల కొరత ఉండటం వలన ప్రజలకు సరైన వైద్యం అందకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాగే చాలా దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు గవర్నమెంట్ హాస్పిటల్ లో సరైన సౌకర్యాలు లేక డాక్టర్లే ప్రైవేట్ హాస్పిటల్ కి పంపుతున్నారని అన్నారు. అలాగే గవర్నమెంట్ నమ్స్ ప్రకారం ప్రభుత్వ వైద్యులు సకాలంలో ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రజలకు వైద్యం అందించాలని అన్నారు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ లో పనిచేస్తున్న సమయంలో విలేకరులు వెళ్లి వివరణ అడగగా విలేకరులపై దురుసుగా ప్రవర్తించి బెదిరింపులకు గురిచేస్తున్నారని అలాగే ప్రవీణ్ గౌడ్ అనే బాన్సువాడ ఆర్థోపెడిక్ సర్జన్ ఆయన పై వార్త రాస్తే విలేకరుల వంతు చూస్తానని నిన్నటి వార్తలలో కూడా వచ్చినది అని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చేస్తున్న ప్రభుత్వ వైద్యులను విధి నిర్వహణ నుండి తొలగించాలని అన్నారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో డిజిటల్ సంతకాలు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### విమానంలో ఏసీ పనిచేయక ఉక్కిరిబిక్కిరైన ప్రయాణికులు

స్పైస్‌జెట్ విమానంలో ఏసీ పనిచేయకపోవడంతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. గాలి అందక తీవ్ర అవస్థలు పడ్డారు. స్పైస్‌జెట్ విమానం SG 476 ఢిల్లీ నుంచి బిహార్‌లోని దర్భంగాకు ఉదయం 11 గంటలకు బయల్దేరింది. తిరిగి ఢిల్లీకి వచ్చే సమయంలో తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగా ఏసీ పనిచేయలేదు.

దీంతో గంటసేపు వేడి తట్టుకోలేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఊపిరాడక బ్రోచర్‌లు, మ్యగజైన్‌లు, రుమాళ్లతో విసురుకున్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు.



తెలంగాణ కెరటం/ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూూ% ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్టావారాలపై పోలీసుల దాడులు మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా సావరాలపై దాడులు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూూ% ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ నుండి అధికారులు సిబ్బంది కలసి గుడుంబా స్టావారాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 12 కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే 57200/- రూపాయల విలువ చేసే 143 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 1930 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూూ% తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో అధికారులు మరియు సిబ్బంది కలిపి 70 పోలీసులు మంది పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా లో గుడుంబా స్తావరాలకు చోటు లేదన్నారు. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహమ్మారిలాంటి గుడుంబాకు అలవాటు పడి ఎంతోమంది కుటుంబాలను చిన్నబిన్నం చేసుకొని చివరకి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన అమ్మిన వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఇక పై గుడుంబా రహిత జిల్లా గా మానుకోట ఉండబోతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటన లో తెలిపారు

# ఇద్దరిని మెదక్ సబ్ జైలు నుండి హైదరాబాద్ చర్లపల్లి జైలుకు తరలింపు.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: మెదక్ జిల్లా కేంద్రం లో గల సబ్ జైలు నుండి శనివారం 15 న సాయంత్రం హిందూ, ముస్లిం రెండు వర్గాలకు గోవధ గురించి జరిగిన గొడవల దృశ్య హిందూ వర్గానికి చెందిన మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ,బిజెపి పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ అలాగే భజరంగ్ దళ్ కార్యకర్తలు గో రక్షక్ కు సంబంధించిన కార్యకర్తలను బుధవారం 19న మెదక్ సబ్ జైల్ నుండి చర్లపల్లి జైలుకి తరలించారు.

# కస్తూరిభా గాంధీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి: జఫర్గడ్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పాఠశాలలోని తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ రూమ్, వంట గదులను పరిశీలించారు. పాఠశాలలోని వసతులతో పాటు నాణ్యమైన భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నాణ్యమైన విద్యా, మెరుగైన వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళు న్నామని తెలిపారు. అందులో భాగంగానే గురుకులాలు, కస్తూరిభా గాంధీ, మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ లలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడానికి, పాఠశాలల వారీగా సమస్యలను తెలుసుకునేందుకే తనిఖీలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 21న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ జిల్లా పరిధిలోని 5మండలాల గురుకులాలు, కస్తూరిభా గాంధీ, మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపల్స్, ప్రధాన ఉపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లతో ఉదయం 10:30గంటలకు సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నీట్ విద్యార్థులకు న్యాయం జరుగాలని కోరుతూ సంతకాల కార్యక్రమం.






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 19): నెట్ విద్యార్థులకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎన్ ఎస్ యు ఐ అచ్చంపేట తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రామా సంతోష్. వర్కింగ్ ప్రెసిడెంట్ యశ్వంత్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించే వరకు పోరాటం చేస్తామని,నీట్ పరీక్ష రద్దు చేయడం తో పాటు ఎన్ టి ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ కి కారణమైన వారికి తగిన శిక్ష వేయాలని,ఈ అంశం పై ప్రధాని మోడీ గారు మౌనంగా ఉ ఒడడం భాదకరం అని,కాంగ్రెస్ పార్టీ నీట్ ఎగ్జామ్ రాసిన 24లక్షల మంది విద్యార్థులకు,వారి తల్లి తండ్రులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా వర్కింగ్ అధ్యక్షులు వినోద్. తాలూకా ప్రధాన కార్యదర్శి సోహెల్. తాలుకా ఉపాధ్యక్షులు రాజేందర్. గ్రేటర్ హైదరాబాద్ మెడికల్ కాలేజ్ ప్రెసిడెంట్ అన్వేష్ .టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ లాల్ మధు, మత్తృ, ఆంజనేయులు, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతుంది.

**- పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగు వేస్తుంది.**

**- ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు సాధించారన్నారు.**

**- విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి భవిష్యత్తులోఉన్నతంగా ఎదగాలి.**

**- మెదక్ జిల్లా కొల్చారం మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు అందజేసిన రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ.**






తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: బడిబాట కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ఉత్తేజాన్ని నింపుతుందని రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్బుక్కులు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని, స్థానిక శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లాఎస్పీ బాలస్వామి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రివర్యులు జ్యోతి ప్రజ్వలన చేసి,కార్యక్రమాన్ని ప్రారంభించి, బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ విద్యతోనే అంతరాలు పోవాలని,ఆర్థిక సామాజిక అంతరాలను తగ్గించేది విద్య అని తెలిపారు. చదువును కొనకండి,చదువుకోండని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్య అభ్యసించాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నదని, అందులో భాగంగా . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలు పునః ప్రారంభమైన మొదటి రోజే రాష్ట్రంలో ఎన్నడు జరగని విధంగా పాఠ్యపుస్తకాలు, నోట్బుక్కు,యూనిఫామ్ లు విద్యార్థులకు అందించడం ముఖ్యమంత్రికి విద్యాశాఖ విద్యా పట్ల ఉన్న ఆసిక్తి నిదర్శనమని అన్నారు. అనంతరం మంత్రి, స్థానిక శాసనసభ్యులు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్,ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య,పుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేసామన్నారు మహిళ సంఘాలచే కుట్టించిన ఏకారుప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పాఠశాలల అభివృద్ధి పనులలో నేను అనుకున్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో 90 శాతం పనులు పూర్తయినాయని,వారంలోగా వంద శాతం పుర్తవుతాయని అన్నారు. నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న ఐదేళ్ల పై బడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా పిల్లలను నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేసేలా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కృషి చేయాలని కోరారు. అనంతరం కొల్చారం మండలంలో 120,00 లక్షలతో నూతనంగా నిర్మించిన మండల ప్రజా పరిషత్తు భవనాన్ని ప్రారంభించారు. పోతంశెట్టిపల్లి గ్రామం నందు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించుటకు 250,00 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# నిందితునికి శిక్ష పడేవరకు వదిలేది లే.

**- మహబూబాబాద్ జిల్లా. ఎస్పీ**



తెలంగాణ కెరటం / మహబూబాబాద్ జిల్లా: గంజాయి కేసులో ఇద్దరికీ పదేళ్ల జైలు శిక్ష గంజాయి పట్టివేత కేసులో ఇద్దరికీ ఒక్కొక్కరికి పది సంవత్సరాలు జైలు శిక్ష ఒక లక్ష జరిమానా విధిస్తూ జిల్లా మహబూబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ బుధవారం తీర్పునిచ్చారు. నెక్కొండ మండలం భోల్లి కొండకు చెందిన గుగులోతు నిజ్జు,కేసముద్రం మండలం బోనమంచ తండాకు చెందిన భూక్యా చంటి ఇద్దరు కలిసి 2022 మార్చి 9 ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్నారు ఈ క్రమంలో అప్పటి ఎస్సై కే తిరుపతి దానికి చేసి వారి వద్ద నుంచి 17 కిలోల 100 గ్రాములు పట్టుకున్నారు. ఎస్సై తిరుపతి కేసు నమోదు చేయగా అప్పటి సీఐ ఎస్.రవికుమార్ విచారణ చేపట్టి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. ప్రస్తుత సి ఐ సర్వయ్య ఆధ్వర్యంలో కోర్టు డ్యూటీ అధికారి 6 సాక్షులను ప్రవేశపెట్టగా పి పి చిలుకమారి వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. వాదోపవాదాలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇద్దరికీ ఒక్కొక్కరికి 10 సంవత్సరాలు జైలు శిక్ష ఒక్కొక్కరికి లక్ష జరిమానా విధిస్తూ తీర్పు విలువరించారు. శాక్షులను ప్రవశపెట్టి నిందితులకు శిక్ష పడటంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ దేవా మరియు అధికారులకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూూ% అభినందించారు. నిందితుని శిక్ష పడినపుడే ప్రజలకు నిజమైన న్యాయం జరిగినట్టు ఎస్పీ ఈ సందర్బంగా తెలిపారు. తప్పు చేసిన వారికీ శిక్ష పడే వరకు వదిలిపెట్టాబోము అని హెచ్చరించారు.

# చిర్రకుంట గ్రామం లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జూన్ 19, మందమర్రి: చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు యువ నాయకులు గడ్డం వంశీకృష్ణ అదేశాలమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు చిర్రగుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జ్యుడయాత్ర భారత్ న్యాయ యాత్ర సందర్భంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు గ్రామంలోని పాఠశాలలో కేక్ కట్ చేయించి పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య కామెర బాలయ్య దుర్గం సుధాకర్, దుర్గ మోహన్, కెమెరా శ్రీకాంత్, జుమ్మడి ప్రదీప్, దుర్గం మనోజ్, దుర్గం మధు, రామ టెంకి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు పంచాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 19): నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ఇండ్ల స్థలాలు లేక ఇండ్లు నిర్మాణం చేసుకోలేక పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అచ్చంపేట పట్టణంలో ఇళ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన వాటిని రద్దుచేసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి కొందరికి మాత్రమే ఇచ్చారని, మిగతా భూమిని ప్లాట్లుగా చేసి ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు పంచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ లో అచ్చంపేట డివిజన్ సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం చేస్తూ ముందుగా సిపిఎం పార్టీ జెండాను సీనియర్ కామ్రేడు చిన్న అంజనేయ ఎగరవేశారు. అనంతరం అమరవీరులకు నివాళి అర్పిస్తూ నినాదాలు చేశారు. శిక్షణ తరగతులకు అధ్యక్షతగా కామ్రేడ్ శంకర్ నాయక్ వ్యవహరించారు. శిక్షణ తరగతుల ప్రారంభం చేస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ మాట్లాడుతూ దేశంలో పార్లమెంటు ఎన్నికలు మొన్ననే జరిగాయని, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి తిరిగి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నదని వారు అన్నారు. చేసిన అభివృద్ధి పనిని చెప్పుకోలేక మత వైశమ్యాలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే బిజెపి ప్రయత్నం చేస్తుంది తప్ప ఈ దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపికి ప్రజలు తగిన స్థాయిలో బుద్ధి చెప్పారని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని లేనిచో రాబోయే కాలంలో ప్రజల పక్షాన రాష్ట్రంలో ఉద్యమం చేపడుతామని వారు అన్నారు. కులం,మతం మతోన్మాదం క్లాసును క్లాస్ టీచర్ కె. వెంకటేశ్వర్ గారు బోధించారులి దేశంలో మతాల పేరుతో ఆధిపత్యం ధోని కొనసాగుతుందని, అది దేశ ప్రజలకు ప్రమాదంగా మారుతుందని, వాటిని ప్రజలు గమనించాలని వారు అన్నారు. ఈ దేశంలో దోపిడి చేసే వర్గం దోపిడీకి గురయ్యే వర్గం మధ్య జరుగుతున్న ప్రజా పోరులో దోపిడి గురయ్యే వర్గం రాజ్యాధికారం కోసం నూటికి ఎనభై శాతం ప్రజలు ఐక్యమత్యం అయినప్పుడే సాధ్యం అవుతుందని వాటికోసం ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని వారు అన్నారు. ఈ దేశంలో అసమానతలు లేకుండా ఉండాలంటే కమ్యూనిస్టులు రాజ్యాధికారంలోకి వస్తే తప్ప మారదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లేష్, నాగరాజు,వెంకటయ్య, చంద్రయ్య, భారీ మామ్, మధు, బాలు, సైదమ్మ, రజిత, పార్వతి, వెంకటయ్య, కృష్ణ, శివకుమార్, స్వామి ,లక్ష్మయ్య, కృష్ణయ్య, పార్టీ శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లలకు వరం.

**- మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ.**

**- పేద ఆడ పిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి అని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల యొక్క వివాహం ఇకపై కుటుంటానికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం, షాది ముబారక్ పథకం అని గొప్ప పథకాన్ని అమలు చేస్తుందని,ఈ పథకం కొన్ని అర్హత ప్రమాణాలతో పెళ్లి సందర్భంగా వదువుకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఇట్టి నగదు ప్రోత్సాహకు వదువు తల్లి బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుంది. తద్వారా వధువు వివాహం ఎటువంటి ఆటంకం లేకుండా సాగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం పేద, ముస్లిం మైనారిటీ కుటుంబాల వదువుల ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 18 ఏళ్లు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు మాత్రమే కళ్యాణ లక్ష్మి పథకం షాది ముబారక్ పథకములకు దరఖాస్తు చేసుకోవచని ,ఇది బాల్య వివాహాలను నిర్మూలించడానికి, బాలికలలో అక్షరాస్యతను పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ పథకం వల్ల మహిళలు సాధికారత, ఆర్థిక స్వాతంత్యం



పొందుతారాన్నారన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిదారులకు రూ. 1,00116/- ఆర్థిక సహాయం లబ్ది పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ,రాజకీయ నాయకులు, నిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట పై కలెక్టర్ పాట.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: సొంతగా రాసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పలువురి ప్రశంసలు సర్కారు బడి పై ప్రేమ, పేద పిల్లల చదువులపై మక్కువ మంత్రి కొండా సురేఖ, నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ స్థానిక నర్సాపూర్ నియోజకవర్గంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బుదవారం జిల్లా ఇన్చార్జి మంత్రి కొండాసురేఖ,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మారెడ్డి లు కళ్యాణ లక్ష్మి,షాది ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో మెదక్ జిల్లా కలెక్టర్ తన స్వహస్తాలతో రాసిన చిట్టి పొట్టి అడుగులు అనే పాటను ఆవిష్కరించారు. సర్కారు బడి పై ప్రేమ, పేద పిల్లల పై మక్కువ తో ఈ పాట స్వయంగా రాసి, కూర్పు చేసి, ట్యూన్స్





అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను అభినందించారు.

ఈ వినూత్న గా రాసిన పాటను ప్రజలు పిల్లలు తప్పకుండా ఆదరిస్తారని,మెదక్ కలెక్టర్ ఒక గొప్ప ఆశయం కోసం పరితపిస్తున్నడని అది తప్పక నెరవేరుతుందని. ఈ పాట ద్వారా ప్రజల్లో మంచి చైతన్యం కల్పించారని,తల్లి తండ్రుల వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిపిస్తారని అన్నారు.

# బాలికలని ఉన్నత విద్యనభ్యసించే దిశగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.**

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: గ్రామస్థాయిలో తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు బుధవారం గ్రామీణ భాగస్వామ్య సంస్థ (వీఐపీ) ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు పదో తరగతి లో ప్రతిభ కనబర్చిన బాలికలకు వీఐపీ సంస్థ తరపున రూ. 5వేల నగదు బహుమతి, రూ. 20 వేల ఫిక్స్ డిపాజిట్ లను ప్రదానం చేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, పాఠశాలకు, గ్రామ పంచాయతీ కి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పేదరికం, అక్షరస్యత రెండింటికి పరస్పర సంబంధం ఉంటుందని, పేదరికాన్ని అక్షరాస్యత ద్వారా నిర్మోలించగలమని అన్నారు. బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సాహం కల్పించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కష్టపడి చదివితే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చన్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన బాలికలు ఇంటర్ లో కూడా టాపర్స్ గా నిలవాలన్నారు. ఏ రంగంలో ఉన్న అందరికంటే ముందుండాలనే సంకల్పం ఉండాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ రోజు వనపర్తి లో అన్ని రకాల విద్యాసంస్థలు ఉన్నాయి, కానీ, ఒక్క వెటర్నరీ కి సంబంధించి ఎలాంటి విద్యా సంస్థ లేదు కాబట్టి వెటర్నరీ కాలేజీ తెచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యలో ఇంకా ఈ ప్రాంతాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ రోజు ప్రభుత్వం టాటా గ్రూప్ తో ఒప్పందం చేసుకుని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, అడ్వాన్సు టెక్నాలజీ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని, తద్వారా 30 లక్షల ఉంద్యోగాలను సృష్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు. అన్నా హజారే వంటి వారి స్ఫూర్తి తో ఈ ప్రాంతంలో ఎన్నో మంచి కార్యక్రమాలు వీఐపీ సంస్థ చేపడుతుండడం ప్రశంసనీయమని అన్నారు.



పభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది : ఎమ్మెల్యే మేఘారెడ్డి వీఐపీ సంస్థ ఎన్నో ఏళ్ళ నుంచి జిల్లా లో అనేక మంచి కార్యక్రమాలు నిర్వహింస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్య కు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు వారికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అన్ని దానాలలోకెల్లా విద్యాదానం గొప్పదని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ అన్నారు. ఆ దిశగా వీఐపీ సంస్థ బాలిక విద్యను ప్రోత్సాహించడం ప్రశంసనీయం అన్నారు. భవిష్యత్ లో కూడా వీరు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఆర్డివో పద్మావతి, వీఐపీ సంస్థ ఈడి నాగేంద్ర స్వామి, డిఈఓ గోవింద రాజులు,మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నాయకులు బీ కృష్ణ, కదిరే రాములు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మటన్ మార్కెట్ లో ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీరుస్తా మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19: మటన్ మార్కెట్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి పట్టణంలోని, 45 వార్డు పరిధిలో గల మటన్ మార్కెట్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా వైస్ చైర్ పర్సన్,వనితా రవి, మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, ఈ యొక్క మటన్ మార్కెట్ లో ఉన్న షట్టర్లు సమస్య, మరియు స్లాబ్ పై వాటర్ రావడం వల్ల వ్యాపారస్తులకు ఇబ్బంది అవుతున్నందున మీ యొక్క సమస్య పరిష్కరిస్తా, అని చెప్పడం జరిగింది అలాగే మెయిన్ గేట్, నీటి సమస్య, మరియు దుకాణాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పడం జరిగింది ఈ యొక్క సమస్యను త్వరలో పరిష్కరిస్తా అని



మున్సిపల్ అధికారులతో చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఊర్దొండ, వనిత రవి, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఏఈ శంకర్, ఎస్సై రవీందర్, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, వార్డు కౌన్సిలర్, కోయల్కర్ కన్నయ్య, రవీందర్ గౌడ్ చాట్ల వంశీ, మరియు కటికె కులస్తులు పాల్గొన్నారు,

# ప్రణయ్ చదువు బాధ్యత నాదే.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: ఇటీవల మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన టప మల్లేశం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న విషయానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకువెళ్లగా వారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. వారి కుమారుడు ప్రణయ్ ను చదివించే బాధ్యత నాదే అని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం.

**- మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19:మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యంఅని,పేద ఆడ పిల్లలకు వరం కళ్యాణ లక్ష్మి అని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు.నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి,మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , ప్రజా ప్రతినిధులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల యొక్క వివాహం ఇకపై కుటుంటానికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం, షాది ముబారక్ పథకం అని గొప్ప పథకాన్ని అమలు చేస్తుందని,ఈ పథకం కొన్ని అర్హత ప్రమాణాలతో పెళ్లి సందర్భంగా వదువుకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఇట్టి నగదు ప్రోత్సాహకు వదువు తల్లి బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుంది, తద్వారా వధువు వివాహం ఎటువంటి ఆటంకం లేకుండా సాగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం పేద ,ముస్లిం మైనారిటీ కుటుంబాల వదువుల ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 18 ఏళ్లు నిండిన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు మాత్రమే కళ్యాణ లక్ష్మి పథకం షాది ముబారక్ పథకములకు దరఖాస్తు చేసుకోవచని ,ఇది బాల్య వివాహాలను నిర్మూలించడానికి, బాలికలలో అక్షరాస్యతను పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ పథకం వల్ల మహిళలు సాధికారత మరియు ఆర్థిక స్వాతంత్యం పొందుతారాన్నారన్నారు. ఈ పథకం ద్వారా లబ్దిదారులకు రూ. 100116/- ఆర్థిక సహాయం లబ్ది పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ,రాజకీయ నాయకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 19: కామారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా వచ్చిన ఆశిష్ సంగ్వాన్ గారికి, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్ పర్సన్ ఊర్దొండ వనిత రవి, పుష్ప గుచ్చం, అభినందలు తెలిపారు, కామారెడ్డి మున్సిపల్ లో జరుగుతున్న, అభివృద్ధి మరియు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాము దీనికి కలెక్టర్ చర్యచూపి సహకరించాలని మరియు త్రాగునీటి సమస్య డ్రైనేజ్ సమస్య రోడ్ల నిర్మాణం గురించి చర్చించారు, ఈ కార్యక్రమంలోని కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, చాట్ల వంశీ పాల్గొన్నారు

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జయంతి వేడుకలు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 19): ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో రాహుల్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో రాహుల్ జోడో యాత్ర ప్రత్యేకమైనది. ఈ యాత్ర ద్వారా దేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో నార్త్ నుండి సౌత్ వరకు ఈస్ట్ నుండి వెస్ట్ వరకు దేశ నలుమూలల పేదవాని, ప్రతి సామాన్యుని బాధను అర్థం చేసుకున్న ఏకైక నాయకుడు రాహులు గాంధీ. రేపు దేశ భవిష్యత్తుకు దిక్సూచి రాహుల్ గాంధీ అలాంటి రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అని రాహుల్ గాంధీ , జోడో యాత్ర ప్రత్యేకత గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ వర్కింగ్ ప్రెసిడెంట్ యశ్వంత్. అచ్చంపేట తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్. అచ్చంపేట తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ అచ్చంపేట తాలూకా ప్రధాన కార్యదర్శి సోహెల్ . మెడికల్ కాలేజ్ ప్రెసిడెంట్ అన్వేష్.



అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ లాల్ మధు తరుణ్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శాసన సభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు ని సన్మానించిన వీర శైవ లింగాయత్ కుల సంఘం

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 19: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని బసవ మండపం లో వీర శైవ లింగాయత్ కుల సంఘం ఆధ్వర్యంలో శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గారిని మరియు జహీరాబాద్ పార్లమెంట్



సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ ని వీర శైవ లింగాయత్ కుల సంఘం ఆధ్వర్యంలో బాల్కి పీఠాధిపతి బసవ లింగ పటేదేవురే గారి చేతుల మీదుగా సన్మానించరూ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ అనంద్ స్వరూప్ షేట్కార్ గారు మరియు కుల సంఘం పెద్దలు.సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అన్నదానం

**- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.**

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 19: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో లక్ష్మీ నగర్ లోని ఎస్సార్ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని



కోరుకుంటూ ప్రజలకు ప్రజలకు భోజనాన్ని వడ్డించారు.

# సినిమా

## పూజా హెగ్డే ఇంట్రెస్టింగ్ కామెంట్స్?


ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా కొనసాగుతున్న పూజ హెగ్డే గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే ఒక లైలా కోసం అనే సినిమాతో తెలుగు తెరకు హీరోయిన్గా పరిచయమైన ఈ ముద్దుగుమ్మ. ఇక తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్గా ఎదిగింది అన్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలు అందరితో జోడి కట్టి అందరికీ పర్ఫెక్ట్ జోడి అనిపించుకుంది పూజ. అయితే ఒక వైపు సినిమాల్లో బిజీబిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాలో తన హాట్ హాట్ ఫోటోలని పోస్ట్ చేస్తూ ఎప్పుడు ఇంటర్నెట్లో హాట్ టాపిక్ గా మారిపోయేది ఈ సొగసరి. ఇలా తన అందం అభయంతో ఎంతో మంది కుర్ర కారు మతి పోగొట్టింది ఈ హీరోయిన్. సౌత్ ఇండస్ట్రీలో అవకాశాలతో మాత్రమే సరి పెట్టుకోకుండా.. అటు బాలీవుడ్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అనుకుంది ఇక అక్కడ కొన్ని అవకాశాలను అందుకుంది అన్న విషయం తెలిసిందే. కానీ ఎందుకో బాలీవుడ్ ప్రేక్షకులకు మాత్రం ఈ అమ్మడు కనెక్ట్ కాలేకపోయింది. దీంతో మళ్లీ టాలీవుడ్ లో అవకాశాల కోసం చూస్తోంది. కాగా ఇటీవల కాలంలో ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ల హవా పెరిగిపోయిన నేపథ్యంలో.. సీనియర్ హీరోయిన్గా ముద్రపడిన పూజా హెగ్డే కు గతంతో పోల్చి చూస్తే కాస్త అవకాశాలు తగ్గాయి అని చెప్పాలి. ఇకపోతే ఇటీవల టాలీవుడ్ ఇండస్ట్రీ గురించి స్టార్ హీరోయిన్పూజ హెగ్డే చేసిన వ్యాఖ్యలు కాస్త హాట్ టాపిక్ గా మారిపోయాయి. ఒక ఐడెంటిటీని తీసుకువచ్చిన టాలీవుడ్ అంటే తనకు ఎంతగానో ప్రత్యేకం అంటూ పూజ హెగ్డే చెప్పుకొచ్చింది ఎన్ని భాషల్లో నటించిన తెలుగులో అవకాశం వస్తే ఎక్కువగా సంతోషిస్తాను అంటూ తెలిపింది.



## హను రాఘవపూడి డైరెక్షన్‌లో ప్రభాస్


అందాల రాక్షసి సినిమాతో ఎంట్రీతోనే మంచి సక్సెస్ అందుకున్నాడు హను రాఘవపూడి ఆ తర్వాత పలు సినిమాలు తెరకెక్కించిన ఈ టాలెంటెడ్ డైరెక్టర్ 2022లో సీతారామం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా తర్వాత కొత్త సినిమా ఏం ప్రకటించలేదు. తాజాగా ఆసక్తికర అప్‌డేట్ ఒకటి ఫిలిం నగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. గ్లోబల్ స్టార్ ప్రభాస్‌కు కథను వినిపించాడని, ఫైనల్ డ్రాఫ్ట్ చూసిన ప్రభాస్ ఇంప్రెస్ అయ్యాడని ఓ వార్త టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఈ చిత్రం సీతారామం, రాధేశ్యామ్ లా వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగనుండగా.. కొన్ని ఎపిసోడ్స్‌లో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నాడట. అంతేకాదు ప్రభాస్ మొదట లుక్ టెస్ట్, ఫొటోషూట్ చేయాలని హను రాఘవపూడికి సూచించాడని మరో ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. ఇదే నిజమైతే రాబోయే రోజుల్లో ఈ ఇద్దరి కాంబినేషన్ సిల్వర్ స్ర్కీన్‌పై మెరువడం ఖాయమైనట్టే.

హను రాఘవపూడి మరి ప్రభాస్‌ను ఎలా చూపిస్తాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తోన్న సలార్ 2ను పూర్తి చేయనున్నాడు. ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ డిసెంబర్‌లో మొదలు పెట్టబోతున్నాడు. ప్రభాస్ ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి 2898 ఏడీతోపాటు మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్, ప్రశాంత్‌నీల్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ సలార్ 2 సినిమాలు చేస్తున్నాడు. కాగా ప్రస్తుతం ఈ పాన్ ఇండియా స్టార్ ఫోకస్ అంతా కల్కి 2898 ఏడీపైనే ఉంది.



## ఆ సినిమా ఫలితం తర్వాత వారం రోజులు ఎంజాయ్ చేశా

ప్రస్తుతం కెరీర్‌తో పాటు.. ఫ్యామిలీ టైమ్‌ను కూడా ఎంజాయ్ చేస్తున్నారు స్టార్ హీరో రామ్‌చరణ్ కుమార్తెతో సమయం గడుపుతూనే సినిమా షూటింగ్స్‌లో పాల్గొంటున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో చరణ్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమా ఫలితాల గురించి ఎక్కువగా ఆలోచించనని చెప్పారు. ఇండస్ట్రీలో చిరంజీవి వారసత్వాన్ని కొనసాగించే క్రమంలో ఒత్తిడికి గురవుతారా అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'ఒత్తిడిని ఎలా తీసుకోవాలో నాకు తెలియదు. సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందనప్పుడు కూడా నేను రిలాక్స్ కావడం కోసం పార్టీ చేసుకుంటాను. అలాగే 'ఆర్ఆర్ఆర్' బ్లాక్‌బస్టర్ హిట్ అయిన తర్వాత వారం రోజులు ఇంటినుంచి బయటకు రాలేదు. కుటుంబంతో ఎంజాయ్ చేశాను. వారసత్వం గురించి ఎక్కువగా ఆలోచించను. ప్రస్తుతం ఏం జరుగుతుందో దానిపైనే దృష్టిపెడతాను. అదే నాకు ముఖ్యం. ఒక తండ్రిగా, కుమారుడిగా, సోదరుడిగా ఈరోజు నా బాధ్యతలకు పూర్తిగా న్యాయం చేయగలిగానా, లేదా అనేది ముఖ్యం. ప్రతిరోజు ఇలాగే ఆలోచిస్తాను' అని చెప్పారు. రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రమిది. కియారా అడ్వాణీ కథానాయిక. రాజకీయ నేపథ్యంలో సాగే ఈ సినిమాని ఈ ఏడాదిలోనే విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీని తర్వాత బుచ్చిబాబుతో ఓ చిత్రం చేయనున్నారు.





## వెనక వైపు అసభ్యంగా తాకాడు

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా తెలుగు వారికి దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ సరసన ఉయ్యాలా జంపాల తో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైంది. ఈ హిట్ కావడంతో లక్ష్మీ రావే మా ఇంటికి, చూపిస్తా మావ, తను నేను, ఎక్కడికీ పోతావు చిన్నవాడా, రాజుగారి గది 3, పాప్ కార్న్ చిత్రాలతో మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా తెలుగు వారికి దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ సరసన ఉయ్యాలా జంపాల తో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ హిట్ కావడంతో లక్ష్మీ రావే మా ఇంటికి, చూపిస్తా మావ, తను నేను, ఎక్కడికీ పోతావు చిన్నవాడా, రాజుగారి గది 3, పాప్ కార్న్ చిత్రాలతో మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. అయితే తెలుగులో ఈ బ్యూటీకి అంతగా అవకాశాలు రాలేదు. చాలా కాలం తర్వాత వధువు అనే వెబ్ సిరీస్ ద్వారా ఓటీటీలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం హిందీలో బ్లడీ ఇష్క్ లో నటిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అవికా గోర్ ఓ ఈవెంట్లో తనకు ఎదురైన చేదు అనుభవాలను చెప్పుకొచ్చింది. అలా ఒక్కసారి కాకుండా రెండుసార్లు జరిగిందని తెలిపింది. తాను వేదికపైకి వెళ్లే సమయంలో ఓ వ్యక్తి వెనకవైపు అసభ్యంగా తాకాడని తెలిపింది. తిరిగి చూస్తే అక్కడ కేవలం తన బాడీగార్డ్ మాత్రమే ఉన్నారని.. అతడు సారీ చెప్పడంతో ఆ సంగతి వదిలేశానని తెలిపింది. ఇదే సంఘటన రెండోసారి కూడా జరిగిందని చెప్పుకొచ్చింది అవికా. కానీ ఈసారి తనను పట్టుకోకముందే బాడీగార్డ్ చేయి పట్టుకున్నాని అవికా తెలిపింది. అతడి చేయి పట్టుకొని ఏం చేస్తున్నావ్ అని గట్టిగా నిలదీయడంతో క్షమాపణలు చెప్పాడని వెల్లండించింది. దీంతో అతడిని వదిలిపెట్టాటనని.. అలాంటి వ్యక్తులను ఎదుర్కొవడానికి చాలా ధైర్యం ఉండాలని

# గంగా మాత దత్తత పుత్రుడ్ని




**వారణాసి:** గంగా మాత తనను దత్తత తీసుకుందని, తాను వారణాసివాసుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారంనాడు తొలిసారి పర్యటించారు. పీఎం–కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదలకు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల్లో రికార్డు

ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచంలోనే అత్యధి సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాజ్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆసాదరణ తీర్పునిచ్చారని కొనియాడారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్యాట్రిక్ సాధించలేదని చెప్పారు.

దేశ భవిష్యత్తులో వ్యవసాయానిదే కీలక పాత్ర

ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లాలన్నదే తన కల అని చెప్పారు.

**కిసాన్ సమ్మాన్ నిధి 17వ ఇన్‌స్టాల్‌మెంట్ విడుదల చేసిన ప్రధాని**

దేశ ప్రధానిగా వరుసగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం వారణాసిలో పర్యటించారు. వారణాసిలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 17వ ఇన్‌స్టాల్మెంట్‌ను విడుదల చేశారు. కృషి సఖీలకు ప్రధాని ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందచేశారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లో 20,000 కోట్లు జమ చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకూ కోట్లాడి రైతుల బ్యాంక్ ఖాతాలకు రూ. 3.24 లక్షల కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశారని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఇక ప్రధాని మోదీ నేతృత్వంలో యూపీ దేశంలోనే వేగంగా ఎదుగుతున్న ఎకానమీగా ముందుకు సాగుతున్నదని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ పేర్కొన్నారు. ప్రపంచంలో భారత్‌కు ప్రధాని మోదీ సరికొత్త గుర్తింపును తీసుకువచ్చారని ప్రశంసించారు.

## ఈ రాష్ట్రాల్లో వడగాలులు..




వానాకాలం వచ్చేసింది. పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. అదే సమయంలో పలురాష్ట్రాల్లో మాత్రం పరిస్థితి దారుణంగా ఉన్నది. జూన్ మాసం ముగింపునకు చేరుతున్నా చాలా ప్రాంతాల్లో వడగాలుల విధ్వంసం కొనసాగుతున్నది. దాంతో జనం ఎండవేడికి అల్లాడుతున్నారు. మరో వైపు కొండ ప్రాంతాల్లోనూ ఈ సారి వేడిగాలులు వీస్తూనే ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన వేడి, వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అలాగే, జమ్మూ, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, బీహార్, జార?ండ్‌లలో వేడిగాలులు కొనసాగుతాయని చెప్పింది. అయితే, దేశ రాజధాని ఢిల్లీలో ఉదయం 8.30 గంటలకు 38.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సోమవారం అత్యధికంగా ఢిల్లీలోని ఆయనగర్‌లో 46.4 డిగ్రీలు ఉష్ణోగ్రత రికార్డయ్యింది. ఢిల్లీతో పాటు పరిసర రాష్ట్రాల్లో హీట్ వేవ్ పరిస్థితులు కొనసాగుతాయని ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది. 19న ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో తీవ్ర వేడి, వడగాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. 18 నుంచి 19 వరకు బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో వెస్టర్న్ డిస్ట్రబెన్స్ ప్రభావం కనిపిస్తుందని పేర్కొంది. అరేబియా సముద్రం నుంచి వీచే నైరుతి గాలుల కారణంగా.. వాతావరణం తేమగా ఉంటుందని చెప్పింది. పంజాబ్, హర్యానాలోని కొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఈ నెల 19 నుంచి పంజాబ్, హర్యానాలలో వడగాలుల నుంచి కాస్త ఉపశమనం ఉంటుందని ఐఎండీ శాస్త్రవేత్త సోమా సేన్ తెలిపారు. రాబోయే రెండు రోజుల పాటు హిమాచల్‌లోని కొన్ని ప్రాంతాల్లో వేడిగాలుల వీస్తాయని పేర్కొంటూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 13న హిమాచల్‌ప్రదేశ్‌లో ఈ సీజన్‌లో అత్యధిక ఉష్ణోగ్రత 30.6 డిగ్రీలు నమోదైంది. ఉత్తర భారతదేశం, వాయువ్య హిమాలయ ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు సోమసేన్ తెలిపారు. వీటన్నింటి మధ్య ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మేఘాలయ, అసోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్‌లో రానున్న మూడు నుంచి ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

# బీజేపీ అగ్రనేతల బృందంపై సొంత పార్టీ కేడర్ గరం గరం



**కోల్‌కతా :** సార్వత్రిక ఎన్నికల అనంతరం పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ కేడర్‌పై అధికార టీఎంసీ శ్రేణులు వరుస దాడులకు తెగబడ్డాయి. ఈ దాడులపై బీజేపీ అగ్రనాయకత్వం నలుగురు సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ విచారణ కమిటి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంది. ఆ క్రమంలో విచారణ బృందం ఎదుట బీజేపీ కేడర్ మంగళవారం ఆందోళనకు దిగింది. ఈ హింస జరుగుతున్న సమయంలో తమను రక్షించేందుకు రాష్ట్ర బీజేపీ నేతలు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించింది. ప్రత్యర్థులు.. తమను నివాసాల్లో నుంచి బయటకు బలవంతంగా లాక్కేళ్లుతున్నా.. సొంత పార్టీలోని నాయకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని మండిపడింది. సొంత పార్టీ నేతల వల్లే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని సదరు విచారణ కమిటీ ముందు బీజేపీ కేడర్ ఆందోళన వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు వివిధ దశల్లో జరిగాయి. ఈ ఎన్నికల అనంతరం పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.. ప్రత్యర్థి పార్టీ బీజేపీ కేడర్ లక్ష్యంగా దాడులకు తెగబడింది. ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. విప్లవ్ దేవ్ కన్వీనర్‌గా ముగ్గురు సభ్యులు రవి శంకర్ ప్రసాద్, రాజ్యసభ సభ్యులు బ్రిజ్ లాల్, కవిత పాటిదార్‌లతో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. సదరు కమిటీ పశ్చిమ బెంగాల్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న ప్రాంతాల్లో పర్యటిస్తుంది. అందులోభాగంగా ఆ కమిటీ మంగళవారం దక్షిణ 24 పరిగణాల జిల్లాలోని అమటాలాలో పర్యటించింది. ఆ క్రమంలో ఆ బృందం ఎదుట బీజేపీ కేడర్ తమ నిరసన తెలియజేసింది. మరోవైపు ఈ బృందం కన్వీనర్ విప్లవ్ దేవ్ మాట్లాడుతూ.. ప్రత్యర్థి పార్టీలపై దాడి చేసే ఇటువంటి వైఖరిని అధికార టీఎంసీ ఎంత త్వరగా మార్చుకుంటే అంత మంచిదంటూ ఆ పార్టీకి హితవు పలికారు. ఇక ఈ ఘటనపై అధికార టీఎంసీ నేత శంతాను సేన్ తనదైన శైలిలో స్పందించారు. బీజేపీ కేడర్.. నిరసనకు దిగిందంటే ఆ పార్టీ నేతలతో సంబంధాలు తెగతెంపులు చేసుకున్నట్లేనని స్పష్టం చేశారు. ఇంకోవైపు ఈ హింసతో బాధితులుగా మారిన వారితో గవర్నర్‌ను కలిసేందుకు ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ సువేందో అధికారి ఇటీవల రాజ్‌భవన్‌కు వెళ్లారు. అయితే ఆయన్ని రాజ్‌భవన్‌లోకి పోలీసులు అనుమతించ లేదు. తాజాగా రాజ్‌భవన్ నుంచి పోలీసులు వెళ్లి పోవాలంటూ.. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్ బోస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందో అధికారిని రాజ్‌భవన్ బయటే నిలిపి వేయడంతోనే గవర్నర్ ఈ విధంగా ఆదేశించారనే ఓ చర్చ సైతం నడుస్తుంది. అయితే రాజ్‌భవన్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందని అందుకే.. సువేందో అధికారిని గవర్నర్‌తో భేటీకి అనుమతించలేదని పోలీస్ శాఖ స్పష్టం చేసిన విషయం విధితమే.

## అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం.. ఈసారి ప్రభుత్వం మాదే : భూపిందర్ హుడా




అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించబోతున్నదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు భూపిందర్ సింగ్ హుడా ధీమా వ్యక్తంచేశారు. లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా భారీ స్పందన కనిపించిందని, రాష్ట్రంలో బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపోయారనడానికి ఇదే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తాము భారీ మెజారిటీ విజయం సాధించబోతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని హుడా చెప్పారు. అయితే హర్యానాలో తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కూటమి అనేది కేవలం జాతీయ ఎన్నికల కోసం మాత్రమే ఏర్పాటైందని, అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఒంటరిగా బరిలో దిగుతామని ఆయన చెప్పారు. కాగా, ఈ ఏడాది ఆఖరులో హర్యానా అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రస్తుతం అక్కడ బీజేపీ ప్రభుత్వం ఉంది.

## వయనాడ్ బరిలో ప్రియాంక గాంధీ : బీజేపీ విమర్శలకు కాంగ్రెస్ కౌంటర్



ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగుతున్నారు. రాహుల్ గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి వైదొలగనుండటంతో అక్కడ జరిగే ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీని బరిలో దింపేందుకు పార్టీ అగ్రనాయకత్వం సిద్ధమైంది. ప్రియాంక గాంధీని వయనాడ్ నుంచి పోటీ చేయించడంపై బీజేపీ భగ్గుమంది. కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తోందని, మరో స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం దాచి ఒకరి తర్వాత మరొక కుటుంబసభ్యులను వయనాడ్ ప్రజలపై రుద్దుతుండటం సిగ్గుచేటని మాజీ కేంద్ర మంత్రి, బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ప్రజలకు ఇలా ద్రోహం చేయడం వల్లే రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మూడోసారి ఓటమిని మూటగట్టుకుందని వ్యాఖ్యానించారు. అయితే చంద్రశేఖర్ విమర్శలను కాంగ్రెస్ నేత పవన్ ఖేరా తోసిపుచ్చారు. ఒక్కసారి ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేశారో గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. 2014లో వారణాసి నుంచి కూడా పోటీ చేస్తాననే విషయం వదోదర ఓటర్లకు తెలియకుండా ప్రధాని నరేంద్ర మోదీ మభ్యపెట్టారా అని ఆయన ప్రశ్నించారు.

### 24 లక్షల మంది భవితవ్యం ఆందోళనకరమైనా

# ప్రధాని 'మౌన ముద్ర'



ఎంబీబీఎస్ సహా పలు వైద్య విద్యాకోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే 'నీట్ యూజీ–2024'లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు 'మౌనం'గా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. పరీక్షా పత్రాల లీకేజీకి వ్యతిరేకంగా సమర్థవంతమైన విధానాలు రూపొందించాలని కోరుతూ పార్లమెంట్ లోనూ, పార్లమెంట్ బయటా యువత పక్షాన వాణి వినిపిస్తాం అని మంగళవారం 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికపై ఒక పోస్టు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాల్లో పరీక్షల్లో 'వ్యవస్థీకృత అవినీతి' చోటు చేసుకుందని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పరీక్షా పత్రాల లీకేజీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు కేంద్రంగా నిలిచాయని ఎద్దేవా చేశారు. 'నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం ఆందోళనకరంగా మారుతున్నా ప్రధాని నరేంద్రమోదీ సహజ సిద్ధంగా మౌనం పాటిస్తున్నారు' అని 'ఎక్స్'లో హిందీలో రాశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు పరీక్షా పత్రాల లీకేజీకి కేంద్రంగా మారాయనడానికి ఆ రాష్ట్రాల్లో జరుగుతున్న అరెస్టులే నిదర్శనం అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వివిధ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు తీసుకొచ్చి యువత భవిష్యత్‌కు బాటలు వేస్తామని కాంగ్రెస్ పార్టీ తన లోక్ సభ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొంది. యువత వాణిని వినిపించేందుకు, వారి భవిష్యత్ కోసం కఠిన విధానాలు రూపొందించేందుకు కేంద్రంపై విపక్ష పార్టీగా ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. నీట్ యూజీ –2024 నిర్వహణలో '0.001 శాతం' నిర్లక్ష్యం జరిగినా సహించే ప్రసక్తి లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.

## 0.001 నిర్లక్ష్యం ఉన్నా వెంటనే పరిష్కరించాలి.. ఎన్‌టీఏపై మండిపడిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ:** వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశం కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన 'నీట్' పరీక్షల్లో అవకతవకలు జరగడం, పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. పరీక్షలు నిర్వహిస్తున్న జాతీయ పరీక్ష మండలిపై మండిపడింది. నీట్-యూజీ, 2024 పరీక్షల్లో ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్షలు నిర్వహిస్తున్న సంస్థగా ఎక్కడ నిర్లక్ష్యం ఉన్నా న్యాయంగా వ్యవహరించాలని, తప్పిదం జరిగితే జరిగిందని అంగీకరించాలని, చర్యలు తీసుకున్నామని వివరించాలని ఎన్టీఏకు న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎస్‌వీఎన్ భట్టితో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదని, పరీక్షలు నిర్వహిస్తున్న ఏజెన్సీగా ఎన్‌టీఏ న్యాయబద్ధంగా వ్యవహరించాలని ధర్మాసనం పేర్కొంది. "పొరపాటు జరిగితే కనీసం ఫలానా చర్య తీసుకున్నామని చెప్పినా అది మీ పనితీరుపై విశ్వాసాన్ని కలిగిస్తుంది. ఎన్టీఏ నుంచి సకాలంలో సరైన చర్యలను ఆశిస్తున్నాం" అని తెలిపింది. తదుపరి విచారణను జూలై 8వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షను గత మే 5న దేశవ్యాప్తంగా ఉన్న 4,750 కేంద్రాల్లో నిర్వహించగా, 24 లక్షల మంది హాజరయ్యారు. జూన్ 14న ఫలితాలు వెలువడతాయని అంచనా వేసినప్పటికీ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన జూన్ 4వ తేదీన ఫలితాలను ప్రకటించారు. పరీక్ష పేపర్లు దిద్దడం ఇంతకుముందే పూర్తి కావడంతో ఫలితాలను విడుదల చేశారు. అయితే, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రం ముందుగానే లీక్ అయిందని, పలు చోట్లు అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఎంబీబీఎస్, ఇతర కోర్సులలో అడ్మిషన్ కోసం పరీక్షలు రాసిన 1,563 మంది అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను రద్దు చేస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం, ఎన్‌టీఏ గత గురువారంనాడు విన్నవించాయి.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net